

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలు ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Reg.No : AMC/NTR/DCO/2024/03

BHAVANI MUTUALLY AIDED COOPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే గుర్తింపబడిన సంస్థ)

మీ పొదుపుకు... మీ రాబడి... బంగారు భవిష్యత్తు కోసం

చిన్న డిపాజిట్... పెద్ద రాబడి...

Plot No. 71, Road No.3, P&T New Colony No.2, VIJAYAWADA - 520 008. Ph : 0866 2489456, M : 898 575 3456.



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 57 | ది. 31-5-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 57 | Date : 31-5-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


## ప్రతిష్టాత్మకంగా జూన్ 21న యోగాంధ్ర @2026

- జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర
- రాజధాని అమరావతిలో 25 వేల మందితో రాష్ట్ర స్థాయి కార్యక్రమం
- వెయ్యి మందితో జిల్లా కేంద్రాల్లో యోగా ఈవెంట్స్
- రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కోటి మంది పాల్గొనేలా కార్యాచరణ
- యోగాంధ్ర 2026 పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, మే 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా యోగాంధ్ర-2026 నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సంబంధించి మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా యోగాంధ్ర 2026పై తలపెట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. యోగాంధ్ర -2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాజధాని అమరావతిలో 25 వేల మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. రాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ వంతెనపై యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వెస్ట్ బైపాస్ రోడ్ నిర్మాణంలో భాగంగా నదిపై నిర్మించిన బ్రిడ్జిపై కార్యక్రమం ఇంటర్నేషనల్ యోగా డే జూన్ 21న నిర్వహిస్తారు. అలాగే అదే రోజు జిల్లా కేంద్రాల్లో 1000 మందితో నిర్వహించే కార్యక్రమాల్లో మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో, అన్ని స్థాయిల్లో, అన్ని విభాగాల్లో నిర్వహించాలని సీఎం సూచించారు. మొత్తంగా కలిపి కోటి మంది భాగస్వాములు అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 1.50 లక్షల మంది ట్రైనర్లకు అదనంగా మరో లక్ష మందిని ట్రైనర్లుగా చేసేందుకు అవసరమైన శిక్షణ ఇస్తారు. ఒక జిల్లా ఒక థీమ్ తో 14 రోజుల యోగాంధ్ర నిర్వహిస్తారు. జిల్లాల్లో యోగాంధ్ర నిర్వహణకు జిల్లాకు రూ.25 లక్షల చొప్పున నిధులు కేటాయించారు.

**అన్ని శాఖల సమన్వయం... కోటి మంది భాగస్వామ్యం..** ఆరోగ్య, మానవవనరులు, మునిసిపల్, పంచాయతీ రాజ్, దేవాదాయ, ఐటీ శాఖల సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రతి జిల్లాలోని రెండు ప్రముఖ టూరిస్టు ప్రాంతాల్లో అంటే 56 టూరిస్టు కేంద్రాల్లో ప్రత్యేక సెషన్స్ నిర్వహిస్తారు. ఒక రోజు రెండు జిల్లాల చొప్పున 500 మందితో టూరిస్టు ప్రాంతాల్లో యోగా నిర్వహిస్తారు. అలాగే 14 రోజుల పాటు పార్కులు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామం కార్యాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తారు. యోగాంధ్ర ఈవెంట్స్ కు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవార్డులు చేస్తారు.

**యోగాపై మంతెన సత్యనారాయణ రాజు ప్రత్యేక వీడియోలు..** రాష్ట్ర ప్రభుత్వ యోగా, నాచురోపతి విభాగ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు యోగాంధ్ర నిర్వహణకు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. యోగాపై అవగాహనకు, శిక్షణకు తాను చేపట్టిన కార్యక్రమాలను సత్యనారాయణ రాజు సీఎంకు వివరించారు. 90 ఆసనాల వీడియోలు, 21 ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఆసనాలు వీడియోలు, రోజు వారీ సాధన కోసం యోగాసనాలు, ప్రాణాయామంపై 7 వీడియోలు, యోగా సందేహాలు ప్రశ్నలు-సమాధానాలపై చేసిన వీడియోలను పబ్లిక్ డొమైనులో పెట్టనున్నట్లు తెలిపారు. మీడియా, సోషల్ మీడియా, వివిధ డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్ ద్వారా వీటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. 8142404888 నెంబర్ కు హాయ్ అని మెసేజ్ పంపడం, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఈ వీడియోలను డౌన్ లోడ్ చేసుకోవచ్చని సత్యనారాయణ రాజు వివరించారు.

## మోటార్లకు మీటర్లు... బీఆర్ఎస్ కు సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి

- వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయబోమని సవాల్
- మీటర్లు పెట్టకపోతే బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పుకుంటుందా అని ప్రశ్న
- హరీశ్ రావు ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని రేవంత్ విమర్శ
- రైతులకు నాణ్యమైన విద్యుత్ కోసమే 'రైతు డిస్కం' అని స్పష్టత
- వడ్లు కొనకపోతే బీజేపీ నేతల ఇళ్ల ముందు నిరసనలని హెచ్చరిక



**హైదరాబాద్,మే 30 (వార్తాప్రభ) :** తెలంగాణలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకే 'రైతు డిస్కం' ఏర్పాటు చేస్తున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఆరోపణలను ఖండిస్తూ, బీఆర్ఎస్‌కు సంచలన సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించినా, ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేసినా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయబోదని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, తాము మీటర్లు పెట్టకుండా ఉచిత విద్యుత్‌ను విజయవంతంగా కొనసాగిస్తే, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటుందా? అని నిలదీశారు. 'రైతు డిస్కం' ఏర్పాటు వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన, అంతరాయం లేని ఉచిత విద్యుత్ అందించడంతో పాటు, జవాబుదారీతనం పెంచడమే దీని లక్ష్యమని తెలిపారు. దేశంలోనే ఇలాంటి ఏర్పాటు చేయడం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. బ్లాక్‌మెయిల్ చేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని, ఎలాంటి ప్రతిపాదన లేకుండానే పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తన దగ్గర పూర్తి సమాచారం ఉందని, వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లోనే ఉంటానని కేసీఆర్‌పై ఒట్టేసి చెప్పాలని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ చేస్తాయని జోస్యం చెప్పారు. ధాన్యం కొనుగోలు అంశాన్ని కూడా ప్రస్తావించిన సీఎం, మద్దతు ధర ప్రకటించిన కేంద్రమే వడ్లు కొనాలని, లేదంటే జూన్ 15 తర్వాత బీజేపీ నేతల ఇళ్ల ముందు వడ్ల కుప్పలు పోస్తామని హెచ్చరించారు.

## స్నాతకోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన వైస్ ఛాన్సలర్ పి. చంద్రశేఖర్



**విజయవాడ, మే 30 (వార్తాప్రభ) :** డాక్టర్ ఎన్.టి.ఆర్. యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ సోమవారం నిర్వహించనున్న 29, 30వ స్నాతకోత్సవాల ఏర్పాట్లను శనివారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వేదిక, అతిథుల కూర్చునే ఏర్పాట్లు, పట్టభద్రుల ప్రవేశం, భద్రతా చర్యలు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్, డాక్టర్ ఎన్.టి.ఆర్. యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ తోపాటు ఇతర ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే పట్టభద్రులు, అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## డంపింగ్ యార్డులు లేని రాష్ట్రంగా ఏపీ రూపుదిద్దుకోవాలి

- ఇండోర్ నగరంలో చెత్త సేకరణ ఆదర్శం
- పల్నాడు జిల్లా, కొండవీడులోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంటు సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**పల్నాడు, మే 30 (వార్తాప్రభ) :** 'చెత్త నుంచి సంపద సృష్టించే మార్గాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చెత్త ద్వారా విద్యుత్తు తయారీ అనేది ఇంధన మార్గాలకు ప్రత్యమ్నాయంగా, పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో తోడ్పడుతుంది. ఒక క్రమపద్ధతిలో చెత్తను సేకరిస్తే, దాని వినియోగం ద్వారా అద్భుతాలు చేయవచ్చ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పల్నాడు జిల్లా కొండవీడులోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంటును శనివారం పవన్ కళ్యాణ్ సందర్శించారు. చెత్త నుంచి విద్యుత్తు తయారీ ప్రక్రియను ఆసాంతం పరిశీలించి, వివరాలను తెలుసుకున్నారు. చెత్తను ఎలా వేరు చేస్తారు.. దాన్ని ప్లాంట్లో ఎలా శుద్ధి చేస్తారు..? దేనికి ఉపయోగిస్తారనే విషయాలను ప్లాంటు అధికారులు వివరించారు. ముఖ్యంగా చెత్తను బాయిలర్లలో మండించడం ద్వారా విద్యుత్తు తయారీ ఎలా జరుగుతుందో, చివరికి బూడిదను ఇటుకల తయారీకి ఎలా వినియోగించుకోవచ్చో అధికారులు క్షుణ్నంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తెలిపారు. ఈ సందర్భంగా ప్లాంటు పరిశీలన తర్వాత పూర్తి వివరాలను, ఆంధ్రప్రదేశ్ కు చెత్త సేకరణ విషయంలో ఉన్న అవకాశాలను జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంటు ఆపరేషన్స్ హెడ్ ఎం.వి.చారి- పవన్ కళ్యాణ్ కి వివరించారు. ఆయన దీనిపై ప్రత్యేకంగా ఓ నివేదిక తయారు చేశానని చెప్పడంతో పూర్తి ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రత్యేక సమయాన్ని పవన్ కళ్యాణ్ కేటాయించారు. ఈ సందర్భంగా ప్లాంటు మొత్తం తిరుగుతూ కీలక అంశాలపై పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రంలో రోజువారీగా 7,200 టన్నుల పొడి చెత్త ఉత్పత్తి అవుతోంది. కొండవీడు జిందాల్ ప్లాంటు సామర్థ్యం రోజువారీ 1,400 టన్నుల పొడి చెత్తను ప్రాసెస్ చేసి, సగటున 20 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగలదు. దాన్ని రాష్ట్ర విద్యుత్ గ్రిడ్ తో అనుసంధానం చేసి, రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చగలదు. విశాఖపట్నంలోనూ జిందాల్ ప్లాంటు ఉత్తరాంధ్ర రీజియన్ చెత్తను సేకరించి 15 మెగావాట్లు విద్యుత్తు ఉత్పాదన చేస్తోంది. ఈ తరహా ప్లాంట్లు రాష్ట్రంలో త్వరలో మరో 6 ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనిలో కాకినాడలో ఇప్పటికే పనులు మొదలు కాగా, నెల్లూరు, కడప కర్నూలు, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో కూడా త్వరలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉంది. బయో మిథలైజేషన్ ప్లాంట్ల నుంచి బయో గ్యాస్ కూడా ఉత్పత్తి చేయవచ్చు. పూలు, పండ్లు, కూరగాయాలు, ఆహార వ్యర్థాలను ఉపయోగించి, క్రమపద్ధతిలో వేరు చేసి దాని ద్వారా గ్యాస్ ఉత్పత్తి చేయవచ్చు. అయితే చెత్త సేకరణ అనేది, దానిని వేరు చేయడం అనే దానిపై కసరత్తు జరగాలి. చెత్తను వేరు చేయడం, వివిధ మార్గాల్లో ఉపయోగించుకోవడం ప్రధానం. ప్రజల్లో దీనిపై అవగాహన రావాలి.


**IN THE COURT OF THE HON'BLE XIII ADDL DISTRICT JUDGE VIJAYAWADA**

A.S.No.87 of 2025

Between:

Salava Narasimha Rao ---------Appellant

and

Shaik Meera Vali (Died) and Others ---------Respondents

**To:-**

**R2 :** Salava Peda Venkaiah S/o Late Venkateswarlu, R/o Door No.2-42, Kethanakonda, Ibrahimpatnam (M), NTR District.,

**R3 :** Salava Lakshmi Prasanna, W/o Peda Venkaiah, R/o Door No.2-42, Kethanakonda, Ibrahimpatnam (M), NTR District.,

**R4 :** Salava Nagma, D/o Peda Venkaiah, R/o Door No.2-42, Kethanakonda, Ibrahimpatnam (M), NTR District.,

**R5 :** Salava Chenna Kesava Rao, S/o Venkateswarlu, R/o Door No.2-29, Kethanakonda, Ibrahimpatnam (M), NTR District.,

**R6 :** Smt Akula Krishnaveni, D/o Chenna Kesava Rao, R/o Door No.2-29, Kethanakonda, Ibrahimpatnam (M), NTR District.,

**R7 :** Smt Padala Siva Naga Rani, W/o Venkata Rao, R/o Door No.2-29, Kethanakonda, Ibrahimpatnam (M), NTR District.,

**R8 :** Salava Anjaneyalu, S/o ChennaKesava Rao, R/o Door No.2-29, Kethanakonda, Ibrahimpatnam (M), NTR District.,

**R9 :** Smt Salava Ravi Kumari, D/o China Venkaiah, R/o Door No.2-42, Kethanakonda, Ibrahimpatnam (M), NTR District.,

**R10 :** Smt Padala Sravani, D/o China Venkaiah, R/o Door No.2-42, Kethanakonda, Ibrahimpatnam (M), NTR District.,

**R11 :** Salava Venkatesh, S/o China Venkaiah, R/o Door No.2-42, Kethanakonda, Ibrahimpatnam (M), NTR District.,

పై నెంబరు Appeal ను Appellant క్రింద కోర్టు వారు O.S.No.896 of 2017 నందు Pass చేసిన డిక్రి అండ్ జడ్జిమెంట్‌ను Challenge చేస్తు దాఖలు చేయగా మీ యొక్క Appearance నిమిత్తము ది.16-06-2026 నకు వాయిదా అయివున్నది. కావున పై తెలిపిన Respondents No's : 2 to 11 ది.16-06-2026న ఉదయం గం.10-30 ని॥లకు స్వయముగా కాని, తమ న్యాయవాది ద్వారా కాని హాజరై, తమకు గల ఆక్షేపణలు తెలపగలరు. లేనిచో పై నెంబరు Appeal Suit మీ పరోక్షమందు తీర్మానించెదరు.

**(By Court Order)**

**Note :- వాయిదా తేది : 16-6-2026**

ఇట్లు

**రావూరి శరత్‌చంద్ర, గుణదల సుమాంజలి**

న్యాయవాదులు, సూర్యారావు పేట, విజయవాడ - 520 002

సెల్ : 9440139317

Vijayawada
Dt.27-05-2026



**వేలం ప్రకటన**

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

E. P. No.51 / 2023 in O.S.No.263 / 2019

Between :

రాయగిరి శ్రీరామ్ మోహన రావు ---------D. Hr

మరియు

గరికిపాటి వీర వెంకట రామ్ మోహన రావు ---------J. Dr.

పై నెంబరు వారెంటు బాకీవసూలు నిమిత్తం యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 17.06.2026న పై కోర్టు వారి యెదుట ఉదయం గం. 10.30ని. ల నుండి వేలం వేయబడును. సదరు పాడు కొనదలచిన వారు వేలం పాటలో పాల్గొని యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పాడుకొనవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయటమైనది.

**షెడ్యూలు :**

కృష్ణా జిల్లా, పెడన సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా పెడన మండలం, బల్లిపర్రు గ్రామ పంచాయితీ ఏరియాలో J. Dr యొక్క సంపూర్ణ స్వాదీన హక్కు భుక్తములలో కలిగి యుండి పై నెంబరు దావా బాకీకి తనఖాకాబడి యీ నెంబరు డిక్రీ బాకీ క్రింద వేలం కావలసిన స్థిరాస్థి వివరము : డోర్ నెం. 3/401 ఇంటిదగ్గరలో గల R.S.No. 45/2CA రున య. 0.12సెంట్లు, R.S. No. 45/2D రున య. 0.08సెంట్లు వెరశి మొత్తము య. 0.20సెంట్లు లేదా చ. గ. 968లకు హద్దులు.

**East :** Property of peteti Lakshmana Swami at Present site forway, **South :** Property of Dasari Radha Krishna, **West :** Property of Nallamothu Chandra Kumari, **North :** Property of Mukku Kondaiah.

యీ హద్దుల మధ్యన డోర్ నెం. 3/401ఇంటి దగ్గరలో గల R.S. No. 45/2CA రున య. 0.12సెంట్లు, R.S. No. 45/2D రున య. 0.08సెంట్లు వెరశి మొత్తము య. 0.20సెంట్లు లేదా చ. గ. 968లతో సహా.

**D. Hr కిమ్మత్తు : Rs. 3,54,980/-**

**అమీనా కిమ్మత్తు : Rs.3,90,000/-**

Note : E.C. దాఖలా ఈ నెంబరు వారెంట్ బాకీ తప్ప ఇతర అన్యాక్రాంతములు ఏమియున్నూ లేవు.

**(శ్రీ కోర్టు ఉత్తర్వుల ప్రకారం)**

ఇట్లు

**పేర్ని సురేష్ బాబు**

**D. Hr తరుపున న్యాయవాది, మచిలీపట్నం**

**సెల్ : 93464 22969**



**పదవీ విరమణ శుభాకాంక్షలు**



గత 38 సం॥లుగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌నందు వివిధ హోదాలలో నీతి-నిజాయితి, ఏవిధమైన రిమార్కులు లేకుండా అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందిన మా నాన్నగారు శ్రీ జోగి వీరవెంకటేశ్వరరావు గారు నేడు 31-05-2026న పదవీ విరమణ చేయుచున్న సందర్భంలో మా హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి భావిజీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటూ...

శ్రీ జోగి వీర వెంకటేశ్వరరావు శ్రీమతి మహాలక్ష్మి గార్లు

సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,

చిలకలపూడి P.S. - మచిలీపట్నం

| కుమారులు | - కోడళ్ళు |
|---|---|
| జోగి సురేష్‌కుమార్ | - --- |
| కీ॥శే॥ జోగి వెంకట నాగమల్లేశ్వరరావు | |
| జోగి వంశీకృష్ణ | - భవాని |

మనుమరాలు: నిషిక మనుమడు: భవదీప్

అన్నదమ్ములు, బావమరుదులు



**CHANGE OF NAME**

I, DANDUBOINA HARI BABU, S/o. DANDUBOINA VEERAIAH (Old Name), R/o. 21/230-7, Batchu Peta, Near Police Kalyana Mandapam, Batchu Peta, Machilipatnam, Krishna District -521001, A.P., India. I have changed my name as DANDUBOYINA HARI BABU, S/o. DANDUBOYINA VEERAIAH (New Name). Hereafter my name is known as DANDUBOYINA HARI BABU, S/o. DANDUBOYINA VEERAIAH (New Name).



**CHANGE OF NAME**

I, DANDUBOINA NAGULU, W/O. DANDUBOINA HARI BABU (OLD NAME), R/O. 21/230-7, BATCHU PETA, NEAR POLICE KALYANA MANDAPAM, MACHILIPATNAM, KRISHNA DISTRICT-521001, A.P., INDIA. I HAVE CHANGED MY NAME AS DANDUBOYINA NAGULU, W/O. DANDUBOYINA HARI BABU (NEW NAME). HEREAFTER MY NAME IS KNOWN AS DANDUBOYINA NAGULU, W/O. DANDUBOYINA HARI BABU (NEW NAME).

# పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ



**జి.కొండూరు,మే 30 (వార్తాప్రభ) :** రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరిబాబు శనివారం ప్రకటనలో తెలిపారు.జి.కొండూరు రైతు సేవా కేంద్రం నందు కొంతమంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.పచ్చిరొట్ట విత్తనాలు కట్టె జనుము,పిల్లిపెసరలు రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉంచామని తెలియజేశారు. పిల్లిపెసర 150 క్వింటాలు, జనుము-10 క్వింటాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మరో రెండు రోజుల్లో 300 క్వింటాలు జీలుగ విత్తనాలు అందుబాటులోకి రానున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.పచ్చి రొట్ట విత్తనాలు కావల్సిన రైతులు ఆయా గ్రామ రైతు సేవా కేంద్రానికి పొలం పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ జిరాక్స్ తీసుకొని వెళ్ళాలని సూచించారు. పిల్లిపెసర 10 కిలోల బ్యాగ్ పూర్తి ధర రూ.1568 లు కాగా ఇందులో 50 శాతం సబ్సిడీ పోను రైతు రూ. 784 లు చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు.జనుము 10 కిలోల ప్యాకెట్ పూర్తి ధర రూ.1540 లు కాగా 50 శాతం సబ్సిడీ పోను రైతు రూ. 770 లు చెల్లించాలని,అలాగే జీలుగ విత్తనాలు 10 కిలోల బ్యాగ్ పూర్తి ధర రూ.600 లు కు గాను 50 శాతం సబ్సిడీ పోను రైతు రూ.800 లు చెల్లించాల్సి ఉంటుందని ఏవో సూరిబాబు తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలపార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు,వి ఎం సి మాజీ చైర్మన్ వుయ్యూరు వెంకట నరసింహారావు రైతులు, వి ఏ ఏ గోపి కృష్ణ పాల్గొన్నారు.

# కుచించుకు పోతున్న సముద్రగర్భం

● అంతరించి పోతున్న మడ అడవులు







**పెడన,మే 30 (వార్తాప్రభ) :** సుప్రీంకోర్టు మార్గదర్శకాలు సి ఆర్ జెడ్ నిబంధనలను సముద్ర గర్భంలో పాతి పెడుతూ భూ బకాసురులు సాగిస్తున్న అరాచకాలతో పర్యావరణం పెను ప్రమాదంలో పడుతోంది. సముద్ర తీరశీ వెంబడి గ్రామాల ప్రజల రక్షణ దినదిన గండంగా మారుతుంది. కొందరి స్వార్థపరుల దురాక్రమణ భూ కబ్జాదార్ల మితిమీరిన బూదాహం అక్రమార్జన.. దోపిడీ... కొందరి స్వార్థ రాజకీయపరుల స్వలాభాలు.. అధికారుల నిర్లక్ష్యం అవినీతి వంటి కారణంగానే సముద్రం వెంబడి ప్రభుత్వ పంచాయితీ ఫారెస్ట్ అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాక్షాత్తు రాష్ట్ర మంత్రి ఇలా కాలోనే చట్టాల ఉల్లంఘన.. పర్యావరణ విఘాత చర్యలు.. భూకబ్జాలు చోటు చేసుకోవడం కోసమెరుపు.! బందరు రూరల్ మండలం, పెదపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని 181 182/1,182/2,155/బి155/డీ లలో సుమారు 40 ఎకరాల గ్రామపంచాయతీ ఆస్వాదిన అసైన్డ్, దిబ్బ, ఫారెస్ట్ భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయి. ఆక్రమణదారులు సముద్రానికి రక్షణగా ఉన్న మడ అడవులు నరికివేసి ఆ భూముల్లో చెరువులు తవ్వారు. ఆక్రమణదారులు ఆ ప్రాంతంలో తమకున్న 16 సెంట్లు భూమిని చూపుతూ ఈ భూకబ్జాకు పాల్పడినట్లు సమాచారం. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు పాతర.. సి ఆర్ జెడ్ నిబంధనలకు విరుద్ధం. పెదపట్నంలో యదేచిగా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు పాతరేస్తున్నారు. సి ఆర్ జెడ్ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. మార్గదర్శకాలు.. సి ఆర్ జెడ్ జోన్ వన్ నిబంధన ప్రకారం సముద్రానికి 500 మీటర్ల లోపు ఎలాంటి ఆక్రములకు పాల్పడకూడదు. మడ అడవులు నరకడం భూముల ఆక్రమించి చెరువులు తవ్వడం పర్యావరణానికి విగాతం కలిగించడం, వన్యప్రాణులకి నష్టం కలిగించే చర్యలు చేపట్టడం చట్టరీత్యా కఠిన నేరం. ఇవేమీ పట్టకుండా బంటుమిల్లి కి చెందిన ఓ న్యాయవాది పట్టపగలే మడ అడవులు నరికి చెరువులు తవ్వి భూ కబ్జాకు పాల్పడి సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు సవాల్ విసరడం ఇక్కడ కొస మెరుపు. ఆక్రమణలతో సముద్రం ఘోషిస్తున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విశేషం.

**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు..** పెదపట్నంలో భూముల ఆక్రమణ, మడ అడవులు నరికి చెరువులు తవ్విన ఘటనపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు అందింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, సి ఆర్ జెడ్ జోన్ వన్ నిబంధనలకు వ్యతిరేకంగా అధికారులు అండదండలతో 40 ఎకరాలు ఆక్రమించారని మచిలీపట్నానికి చెందిన న్యాయవాది జీవీ రమణ జిల్లా కలెక్టర్ బాలాజీ ని కలిసి ఫిర్యాదు అందజేశారు. అంగర రంగనాథ్ అంగర రామ్మోహన్ రావు అంగర వెంకట నవీన అంగర రమాదేవి అంగర రజిని అంగర అరుణ్ కుమార్ లు ఈ ఆక్రమణకు పాల్పడి మడ అడవులు నరికి చెరువులు తవ్వారని బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుని సహకరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టి భూములు స్వాధీనం చేసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం ఉపాధి శిక్షణలే బాట

● అనాసాగరంలో కాస్ట్యూమ్ జ్యువెలరీ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,మే 30 (వార్తాప్రభ) :** పట్టణ పరిధిలోని అనాసాగరం గ్రామంలో శనివారం నిర్వహిస్తున్న యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలోని కాస్ట్యూమ్ జ్యువెలరీ శిక్షణ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖాముఖిగా మాట్లాడి వారికి అందిస్తున్న శిక్షణ విధానం, ఉపాధి అవకాశాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి తెలుసుకున్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు అండగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వం మహిళల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటునందిస్తోందని తెలిపారు. కాస్ట్యూమ్ జ్యువెలరీ వంటి వృత్తి ఆధారిత శిక్షణలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శిక్షణా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, శిక్షణ సంస్థ ప్రతినిధులు మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

# పెడనలో ప్రజాదర్బార్..

-అర్జీలు స్వీకరించిన కృష్ణప్రసాద్



**పెడన,మే 30 (వార్తాప్రభ) :** పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం నిర్వహించారు. ప్రజల నుంచి పలు సమస్యల పై అర్జీలను స్వీకరించి ముఖ్యంగా గ్రామాల్లో నీటి సమస్య రెవెన్యూ విద్యుత్ సమస్యలు తదితర అంశాలపై పలువురు అర్జీల రూపంలో వినతి చేశారు. ప్రజా దర్బారులో ప్రజలు ఇచ్చిన అర్జీలు ఫిర్యాదు పత్రాలను ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పరిశీలించి, పరిష్కరించ గల అర్జీల పై నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధ వహించాలని సంబంధించిన శాఖ అధికారులకు సూచించడం జరిగింది.ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను బాధ్యతతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాము. రైతుల భూ సమస్యలపై వచ్చిన అర్జీల పట్ల ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా వి.ఆర్.ఏ. వీఆర్వో స్థాయి నుంచి తహసిల్దార్ వరకు అందరూ వేగవంతంగా పరిష్కరించే జవాబుదారితనంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో అర్జా నగేష్ శలపాటి ప్రసాద్ యక్కల శ్యామలయ్యపండ్రాజు లక్ష్మణ పాల్గొన్నారు.

# యువనేత లోకేష్ కి ధన్యవాదాలు



**తిరువూరు,మే 30 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు యువనేత లోకేష్ కిమాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహానాడు యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కేంద్రంలో మహిళలకు 33% రిజర్వేషన్ ఇచ్చిన ఇవ్వకపోయినా రాష్ట్రంలో మాత్రం మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించిన సందర్భంలో తిరువూరు నియోజవర్గ మహిళా తరపు నుండి ధన్యవాదాలు తెలిపారు భారతీయ సమాజంలో మహిళలకు ఒకప్పుడు ఏ గుర్తింపు ప్రాతినిధ్యం లేనప్పుడు 19 82 లో అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయాలలోమహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని రాజకీయాలలో రిజర్వేషన్ కల్పించి ఇంట్లో పని చేసిన గృహిణులను ఉద్యోగాలు చేసుకుంటున్న మహిళలను గత నాలుగున్నర దశాబ్దాల కాలంగా కొన్ని వందల వేల మహిళలను స్థానిక సంస్థల నుండి పార్లమెంటు వరకు తెలుగు రాష్ట్రాల నుండి ఎదగటానికి అప్పుడుఎన్టీ రామారావు ఇప్పుడు చంద్రబాబు నాయుడు నారా లోకేష్ మహిళలకు ఇచ్చిన ప్రోత్సాహానికి వారికి ధన్యవాదాలు మహిళా సాధికారత ఆచరణ రూపంలో ఉంచాలి అంటే మహిళలకు రాజకీయంగా పురుషులతోపాటు మహిళలకు సమానంగా రిజర్వేషన్లు కల్పించడం మంచిదేనా అని ఎమ్మెల్యేపేర్కొన్నారు అనంతరం మహిళలు మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఇంటింటి చెత్త సేకరణలో.. తాత్కాలిక జాప్యంపై ప్రజలకు విజ్ఞప్తి

**గుడివాడ,మే 30 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘ పరిధిలో ప్రస్తుతం పురపాలక సంఘానికి చెందిన డంపింగ్ యార్డ్ నిండిపోయి ఖాళీ లేకపోవడం, అదేవిధంగా ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డంపింగ్ యార్డ్ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడినందున ఇంటింటి చెత్త సేకరణలో కొంత తాత్కాలిక జాప్యం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు, ముఖ్యంగా గృహిణులు, పారిశుధ్య సిబ్బంది చెత్త సేకరణకు వచ్చే వరకు గృహ వ్యర్థాలను రోడ్లపై, కాలువలలో లేదా బహిరంగ ప్రదేశాలలో వేయకుండా తమ ఇళ్లలోనే భద్రపరచవలసిందిగా పురపాలక సంఘం విజ్ఞప్తి చేస్తున్నది. పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో ప్రజలు సహకరించి పురపాలక సంఘానికి తోడ్పడవలసిందిగా కమీషనర్ కోరడమైనది.

# పెడన పట్టణంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్




**పెడన,మే 30 (వార్తాప్రభ) :** ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా పెడన అర్బన్ లోని 6 వ వార్డు, జోగనంద రావు కాలనీ తోటముల 2 వ వార్డు పరిధిలోని ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అడ్మిషన్ చేయించుట ద్వారా కలిగే లాభాలను గురించి ఎమ్ ఈ వో 1 సలోమి సమగ్ర శిక్ష కృష్ణ జిల్లా ఏ.యమ్.ఓ (ఉర్దూ) సీతామహాలక్ష్మి లతో కలిసి తల్లిదండులను కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎం ఈ వో 1 మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉచితంగా కల్పిస్తారని, ఇటీవల పదవ తరగతి ఫలితాలు కూడా ప్రైవేటు పాఠశాలల కంటే ధీటుగా వచ్చాయని తల్లికి వందనం పథకం ద్వారా కలిగే ఆర్థిక సహాయాన్ని తల్లిదండ్రులు విద్యార్థులకు పై చదువులకు వినియోగించ వచ్చని అన్నారు. విద్యార్థికి ఒత్తిడి లేని వాతావరణంలో విద్య కావాలంటే అది ఒక ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యపడుతుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థుల్ని పంపించే తల్లిదండ్రులు అందరూ ఒకసారి ఆలోచించాలని అన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ సముద్ర వేణి గారితో అంగన్వాడీ కార్యకర్తలకు సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు అంగన్వాడీ టీచర్లే 5 సం లు పూర్తి అయిన అందరూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ అయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రయివేట్ పాఠశాలల్లో చదువుతున్న 6 గురు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ చేయించుటకు అంగీకార పత్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ వో 2 హరనాథ్ ప్రధానోపాధ్యాయులు ఫణి కుమారి నాగ మల్లీశ్వరి అంక మహాదేవి రోజా రమణి ఉపాధ్యాయులు లు పాల్గొన్నారు.

# చక్కెర వ్యాధి గాయాల నివారణపై పరిశోధనకు జాతీయ స్థాయి ఎంపిక

● ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రథమ స్థానం సాధించిన దానవాయిపేట ఉపాధ్యాయుడు



**కాకినాడ,మే 30 (వార్తాప్రభ) :** భారత జంతు శాస్త్ర సర్వేక్షణ సంస్థ స్థాపించి 111 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా 16 ప్రాంతీయ కేంద్రాలలో "సంప్రదాయ విజ్ఞానం – – ప్రకృతి పరిరక్షణ" అంశంపై నిర్వహించిన జ్ఞాన పోటీలలో కాకినాడకు చెందిన ఉపాధ్యాయుడు విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంయుక్తంగా హైదరాబాద్లోని మంచినీటి జీవశాస్త్ర ప్రాంతీయ కేంద్రంలో మే 29, 30 తేదీలలో జరిగిన పోటీలలో కాకినాడ జిల్లాలోని తొండంగి మండలం దానవాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కె.వి.కె. మహేశ్వరరావు సమర్పించిన చక్కెర వ్యాధి గాయాల నివారణలో ఉపయోగపడే ఔషధ వృక్ష జాతులు అనే పరిశోధన పత్రం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ విజయంతో వారు జూన్ 10వ తేదీన డెహ్రాడూన్లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చక్కెర వ్యాధి కారణంగా ఏర్పడే గాయాల నివారణలో ఉపయోగపడే ఔషధ వృక్షాల విశిష్టత, వాటి ఔషధ గుణాలు, సంప్రదాయ వైద్య విజ్ఞానం గురించి జాతీయ స్థాయిలో తమ పరిశోధనను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కేంద్ర సంచాలకురాలు డాక్టర్ దీపా జైస్వాల్, ఆంధ్రప్రదేశ్ ఔషధ వృక్షాల మండలి సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్ అభినందనలు తెలియజేస్తూ జాతీయ స్థాయిలో విజయం సాధించి తెలుగు రాష్ట్రాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్,ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు కె.వి.కే మహేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలుగు రాష్ట్రాలకు, కాకినాడ జిల్లాకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. సంప్రదాయ విజ్ఞానాన్ని శాస్త్రీయ పరిశోధనతో అనుసంధానిస్తూ ప్రకృతి పరిరక్షణకు దోహదపడే ఈ పరిశోధన జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం కాకినాడ జిల్లాకు గర్వకారణమని విద్యావేత్తలు పేర్కొన్నారు.

# దేవుని సన్నిధిలోనూ వివక్షేనా?

● ప్రసాదాల పంపిణీలో ధనిక, పేదల తారతమ్యంపై భక్తుల ఆవేదన





**హనుమాన్ జంక్షన్,మే 30 (వార్తాప్రభ) :** భగవంతుని ముందు అందరూ సమానమే అని శాస్త్రాలు చెబుతున్నా, నేటి కొన్ని దేవాలయాల ఆచరణలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. పూజలు, ప్రసాదాల పంపిణీలో సైతం డబ్బు ఉన్నవారికే అగ్రతాంబూలం ఇస్తూ, సామాన్య భక్తులను విస్మరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని ప్రముఖ ఆలయాలలో ప్రత్యేక దర్శనాలు, విరాళాల పేరుతో డబ్బులు ఇచ్చిన వారికే ప్రసాదాలను త్వరగా, ఎక్కువగా అందజేస్తున్నారని సామాన్య భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి లైన్లలో నిలబడే పేద భక్తులకు కనీస గౌరవం దక్కడం లేదని, దైవ సన్నిధిలోనూ ఈ డబ్బు రాజకీయం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. భక్తిని, భగవంతుని అనుగ్రహాన్ని సైతం డబ్బుతో ముడిపెట్టడం ఆధ్యాత్మిక విలువలకే విరుద్ధమని పలువురు భక్తులు మండిపడుతున్నారు. ఆదర్శంగా నిలుస్తున్న రంగయ్య అప్పారావుపేట కోదండ రామస్వామి ఆలయం..... ఇలాంటి వ్యాపార ధోరణుల మధ్య కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగయ్య అప్పారావుపేటలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం సమాజానికి ఒక గొప్ప ఆదర్శంగా నిలుస్తోంది. ఈ ఆలయంలో పూజలకు గానీ, దర్శనాలకు గానీ ఎటువంటి ప్రవేశ రుసుము వసూలు చేయడం లేదు. ఇక్కడ ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా భక్తులందరినీ సమానంగా చూస్తూ, అందరికీ ఒకే రీతిన స్వామివారి కృపాకటాక్షాలు అందేలా చూస్తున్నారు. పూజా ద్రవ్యాలు భక్తులు ఏర్పాటు చేసుకుంటే ఇటువంటి ప్రవేశ రుసుము లేకుండా, పూజలు, వ్రతాలు, హోమాలు ఉచితంగా చేస్తున్నారు. ఆధ్యాత్మికతకు అసలైన అర్థం చెబుతున్న ఇలాంటి ఆలయాలను స్ఫూర్తిగా తీసుకుని, మిగిలిన దేవాలయాలలోనూ సామాన్య భక్తులకు సమాన గౌరవం, ప్రసాదాలు దక్కేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తజనులు కోరుతున్నారు.


# నివాళులర్పించిన తిరువూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్



**విస్సన్నపేట,మే 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పరలోక పయనం అయిన గద్దల సరస్వతి పార్థివ దేహానికి తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ ఉమ్మడి కృష్ణ జడ్పీ మాజీ చైర్పర్సన్ సుధారాణి దంపతులు పూలదండలు వేసిన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ గద్దల మల్లయ్య, వైసిపి జిల్లా నాయకులు పల్లెపాశీ లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ చందా తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,మే 30 (వార్తాప్రభ) :** స్థానిక కాకాని నగర్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్లో ప్రభుత్వ విప్పు శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ప్రజల సమస్యలు నేరుగా విని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే ఎదుట నేరుగా వినిపించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలను సానుకూలంగా ఆహ్వానించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రతి సమస్యను వివరంగా అర్థం చేసుకుని, సంబంధిత అధికారులకు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే సౌమ్య ప్రతి సమస్యపై స్పందించి, "ప్రజల సమస్యలు నా సమస్యలు" అని పేర్కొన్నారు. "ప్రభుత్వం ప్రజల కోసమే. వారి బాధలు తీర్చడం మా ప్రధాన బాధ్యత" అని ఆమె అన్నారు. ఈ ప్రజా దర్బార్లో స్థానిక అధికారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఎరువుల పంపిణీ పై డీలర్లకు అవగాహన సదస్సు




**కోడూరు, మే 30 (వార్తాప్రభ) :** కోడూరు ఎంపీడీఓ ఆఫీస్ మీటింగ్ హాల్ నందు ఎరువుల డీలర్లకు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులకు రాబోయే ఖరీఫ్ 2026 సంబంధించి, నేషనల్ ఫ్రేంవర్క్ ఫర్ సేల్ ఆఫ్ సబ్సిడైజ్డ్ ఫెర్టిలైజర్స్ క్రింద, రైతులకు ఎరువుల పంపిణి విధానం గూర్చి మండల వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్ వివరించారు. యాప్ ద్వారా ఏపి ఎఫ్ ఆర్ ఐడి లేదా భూమి వివరాలు లేదా ఆధార్ ద్వారా భూ యజమాని లేదా కౌలు రైతు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉన్న ఎరువుల దుకాణాన్ని ఎంపిక చేస్కుని, కావాల్సిన చోటు రైతులు కొనుగోలు చేసుకోవచ్చుని. అదే విధంగా మండలంలో ఉన్న రైతాంగానికి, ఈ క్రొత్త ఎరువుల పంపిణి విధానశీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి తెలియజేశారు. మరియు కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన పిన్నిక మధు కు సన్మానం..



**మార్కాపురం,మే 30 (వార్తాప్రభ) :** ఇటీవల డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన ఒంగోలు తహసీల్దార్ పిన్నిక మధు సూధన్ కు శనివారం మార్కాపురం పట్టణంలోని బిసి సంఘం కార్యాలయంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మధు కు శాలువ కప్పి అభినందనలు తెలిపిన వారిలో బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్, ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ,సాక్షి పత్రిక రిపోర్టర్ జి ఎల్ నరసింహారావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పిన్నిక చక్రపాణి, బిసి సంఘం నాయకులు ఐ.రంగస్వామి గౌడ్, యువ న్యాయవాది పిన్నిక నాగార్జున యాదవ్, నాగం రామకృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్, బోరిగోర్ల అజయ్ యాదవ్ తదితరులు ఉన్నారు. డిప్యూటీ కలెక్టర్ పిన్నిక మధు సూధన్ స్వస్థలం మార్కాపురం పట్టణం అనే విషయం అందరికి తెలిసిందే.

## కాప్రా డివిజన్ రెడ్డి కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కాప్రా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

# కొబ్బనూరి నాగ శేషు, ఏఎంసి వైస్ చైర్మన్ విఠల్ నాయక్.



**కాప్రా, మే 30: (వార్తా ప్రభ)** కాప్రా డివిజన్ రెడ్డి కాలనీలో రూ 42 లక్షల వ్యయంతో ప్రారంభమైన భూగర్భడ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు మాట్లాడుతూ కాప్రా డివిజన్ లోని రెడ్డి కాలనీ ప్రధాన సమస్య భూగర్భ డ్రైనేజీ సమస్యను కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, మరియు డివిజన్ అధ్యక్షుల దృష్టికి తీసుకురావడంతో, ఈ సమస్యను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి వివరించి వారి ద్వారా రూ 42 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాల వ్యవధిలో కాప్రా డివిజన్ అభివృద్ధి బాట పట్టింది అన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ మందముల పరమేశ్వర్ రెడ్డి కి మరియు స్వర్ణరాజ్ శివమణి కి ధన్యవాదాలు తెలిపారు. మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ- రెడ్డి కాలనీ లో రూ 42లక్షలతో ప్రారంభమైన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగిందన్నారు. డివిజన్ అభివృద్ధికి మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కాప్రా డివిజన్ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నారని, డివిజన్లో కాప్రాచెరువు అభివృద్ధికి 35కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని ఫుడ్బాల్ స్టేడియాలకు రూ" 13 కోట్లు ఎల్లారెడ్డి గూడ, కాప్రా ప్రధాన రహదారి వెంబడి బాక్స్ డ్రైన్ వంటి భారీ అభివృద్ధి పనులు, డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ని ప్రోత్సహిస్తూ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తమ కాలనీ సమస్యను పరిష్కరిస్తున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మందుముల పరమేశ్వర్ రెడ్డికి మరియు స్వర్ణరాజ్ శివమణి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి, మల్లారెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, తోటకూర శ్రీకాంత్, కొబ్బనూరి నాగరాజు,జగదీష్ గౌడ్,రియాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను బే షరతుగా వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్.

### నిర్మాణ రంగ కార్మికులు.. సెంట్రింగ్ కార్మికుల ఐక్యతే భవన నిర్మాణాలకు పునాదులు.



**జవహర్ నగర్, మే 30: (వార్తా ప్రభ)** ఎండనక వాననక పగలు అనక రాత్రి అనక భవన నిర్మాణాల కోసం పనిచేస్తున్న అసంఘటిత కార్మికులైన తాపీ మేస్త్రీలను దళారులు అనడం దురదృష్టకరమైన చర్య అని, భవన నిర్మాణ రంగ కార్మికులు సెంట్రింగ్ కార్మికులు ఐక్యంగా ఉంటేనే భవన నిర్మాణాలు వాటి పునాదులు పటిష్టంగా ఉంటాయని జవహర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం పేర్కొంది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం భవన నిర్మాణ సంఘం మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొయ్యాడ వెంకటేష్ అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్ తదితర నాయకులు పాల్గొని మాట్లాడుతూ, ఇటీవల ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఖర్చుల విషయంలో తాపీ మేస్త్రీలకు సెంట్రింగ్ మేస్త్రీలకు మధ్య కొన్ని మనస్పర్ధలు వచ్చాయని ఈ క్రమంలో తాపీ మేస్త్రీలను ఉద్దేశించి బ్రోకర్లు దళారులు అంటూ కొందరు చేసిన అనుచిత వ్యాఖ్యలు కార్మిక వర్గాన్ని తీవ్రంగా గాయపరిచాయని బూడిద వెంకటేష్ తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఇల్లు నిర్మించడంలో తాపీ మేస్త్రి ఆ ఇంటికి పెద్దమనిషిలాంటివాడని అలాంటి గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మేస్త్రీలను దళారులతో పోల్చడం చాలా బాధాకరమన్నారు. ఈ వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇకనైనా మేస్త్రీలపై చేసిన వ్యాఖ్యలను బే షరతుగా వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల మనోభావాలను దెబ్బతీసినందుకు సెంట్రింగ్ మేస్త్రీలు వెంటనే క్షమాపణ చెప్పాలని తెలిపారు. ఒకవేళ క్షమాపణ చెప్పకపోతే భవిష్యత్తులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చిన్న చిన్న మనస్పర్ధలు పక్కనబెట్టి సెంట్రింగ్ మేస్త్రీలు తాపీ మేస్త్రీలు అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని అధ్యక్షులు కొయ్యాడ వెంకటేష్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు వై. మల్లేష్, గౌరవ అధ్యక్షులు కొయ్యాడవెంకటేష్, నాగునూరి యాదయ్య, సిహెచ్ రమణారెడ్డి, మరాటి బాబు, బూడిద వెంకటేష్, కోట్ల చెన్నారెడ్డి, దుబాయ్ శ్రీను, శ్రీనివాస్, మురళి, శాంతయ్య, ఆర్. రాములు, కావూరి కుమార్, రామస్వామి, మల్లేష్, కొయ్యడ ఐలయ్య, కుమార్, మాధవ్, యాదగిరి, సాదుల్ల, బాబు నరసింహ, మామిడి కొండయ్య, ప్రసాద్, రమేష్, కృష్ణ, నరసింహ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండ వేడికి పేలిన సామ్ సంగ్ మొబైల్... తప్పిన ప్రమాదం

**కామారెడ్డి మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా మగ్దుంపూర్లో ఎండల తీవ్రతకు షర్ట్ జేబులో ఉన్న మొబైల్ ఫోన్ పేలిపోవడంతో చంద్ర గౌడ్ అనే వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు. అదృష్టవశాత్తూ అతను వెంటనే అప్రమత్తమవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వేసవిలో ఎలక్ట్రానిక్ పరికరాల పట్ల, ముఖ్యంగా మొబైల్స్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, షర్టు జేబుల్లో మొబైల్స్ పెట్టడం, ఎండలో వెళ్తున్నప్పుడు స్విచ్ ఆఫ్ చేసుకోవడం ఉత్తమమని సాంకేతిక నిపుణులు సూచిస్తున్నారు.

# అవార్డ్స్ ఫర్ సేల్!!

● అవార్డు అడుక్కో... కొనుక్కో... ● పైసలిస్తే ప్రతిభ పట్టం మీకే సొంతం ● అవార్డుల పేరుతో కొత్త వ్యాపారం? ● ధనార్జనే ధ్యేయంగా నిత్య సన్మాన సభలు ● అర్హత కంటే ఆర్థిక సామర్థ్యానికే ప్రాధాన్యం ● అవార్డుల విశ్వసనీయతపై పెరుగుతున్న సందేహాలు







**పెద్దపల్లి/ గోదావరిఖని : మే 30 (వార్తాప్రభ ప్రతినిధి)** ఒకప్పుడు అవార్డు అంటే విశిష్ట సేవలకు, అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా భావించేవారు. కానీ ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. సామాజిక సేవ, విద్య, సాహిత్యం, కళలు, జర్నలిజం, వ్యాపారం... ఇలా ఏ రంగమైనా సరే, కొంత మొత్తాన్ని చెల్లిస్తే "జాతీయ అవార్డు", "అంతర్జాతీయ అవార్డు", "ప్రతిభా పురస్కారం" పేర్లతో సన్మానాలు పొందే పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టులు, సంఘాలు అవార్డులను గౌరవ సూచకంగా కాకుండా ఆదాయ వనరుగా మార్చుకున్నాయి. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రకటనలు ఇస్తూ, దరఖాస్తు రుసుములు, సభ్యత్వ ఫీజులు, నమోదు ఛార్జీల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అవార్డు అందుకునే వారి ప్రతిభ, సేవలు, అర్హతల కంటే వారు చెల్లించే మొత్తానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ప్రముఖుల ఫోటోలు, ప్రముఖ హోటళ్లలో కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ వేడుకలకు ఆకర్షణీయ రూపం కల్పిస్తున్నప్పటికీ, అవార్డుల విశ్వసనీయతపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి వారం, ప్రతి నెల కొత్త పేర్లతో




అవార్డు కార్యక్రమాలు నిర్వహించబడుతుండటంతో నిజమైన ప్రతిభావంతుల కృషి విలువ తగ్గిపోతోందని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్హత, ప్రతిభ, సేవల ఆధారంగా కాకుండా ఆర్థిక లావాదేవీల ఆధారంగా అవార్డులు పంపిణీ కావడం సమాజానికి మంచిది కాదని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రతిభకు గుర్తింపుగా ఉండాల్సిన అవార్డులు నేడు అమ్మకపు వస్తువులుగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అర్హత కంటే ఆర్థిక సామర్థ్యానికే ప్రాధాన్యం పెరుగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దరఖాస్తు ఫీజులు, సభ్యత్వ రుసుముల పేరుతో అవార్డుల వ్యాపారం సాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. నిజమైన ప్రతిభావంతుల కృషి విలువ కోల్పోయే ప్రమాదం నెలకొంది. అవార్డుల వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయత కాపాడాల్సిన అవసరం ఉందని మేధావులు సూచిస్తున్నారు. అవార్డుల పేరుతో జరుగుతున్న ఈ వ్యాపార ధోరణిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, పారదర్శక ప్రమాణాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# రాజకీయాలకు అతీతంగా మానవత్వం!!

● కాంగ్రెస్ నేత కుటుంబానికి బీఆర్ఎస్ చేయూత ● ప్రత్యర్థి పార్టీ నేత కుటుంబానికి అండగా నిలిచిన వ్యాళ్ల హరీష్ రెడ్డి ● సేవకు రాజకీయ రంగు లేదు, రామగుండంలో అరుదైన ఘటన



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 30 (వార్తాప్రభ ప్రతినిధి)** నేటి రాజకీయాల్లో పార్టీలు, సిద్ధాంతాలు, విమర్శలు సహజం. అయితే కొన్ని సందర్భాల్లో రాజకీయాలకు అతీతంగా మానవత్వం ముందుకు వచ్చి సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుంది. అలాంటి అరుదైన సంఘటనే రామగుండం నియోజకవర్గం గోదావరిఖనిలో చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 57వ డివిజన్ అధ్యక్షుడు గులాబ్ ముస్తఫా (అబ్బు) ఆకస్మిక గుండెపోటుతో మరణించడం ఆయన కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఈ కష్ట సమయంలో రాజకీయ భేదాలను పక్కనపెట్టి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం విశేషంగా నిలిచింది. కేవలం సానుభూతి తెలిపి వెళ్లిపోకుండా, వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ తరఫున రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. "సేవకు రాజకీయ రంగు ఉండకూడదు... కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన సామాజిక బాధ్యత" అనే సందేశాన్ని ఆయన చర్య ప్రతిబింబించింది. ప్రస్తుతం రాజకీయాల్లో పరస్పర విమర్శలు, విభేదాలు ఎక్కువగా కనిపిస్తున్న తరుణంలో ప్రత్యర్థి పార్టీకి చెందిన నాయకుడి కుటుంబానికి సహాయం అందించడం ప్రజల్లో సానుకూల చర్చకు దారితీసింది. మానవత్వం, సేవాభావం రాజకీయాలకు అతీతమని ఈ ఘటన మరోసారి నిరూపించింది. గులాబ్ ముస్తఫా కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చిన హరీష్ రెడ్డి, సమాజంలో సేవా దృక్పథం మరింత పెరగాలని ఆకాంక్షించారు. రాజకీయాలు ప్రజాసేవకు వేదిక కావాలే తప్ప విభేదాలకు కారణం కాకూడదనే సందేశాన్ని ఈ పరామర్శ, ఆర్థిక సహాయం స్పష్టంగా చాటిచెప్పాయి.

# శ్రీధర్ బాబు కార్యదీక్షతో దూసుకెళ్తున్న తెలంగాణ ఐటీ రంగం!!


● యువత ఉపాధికి ఐటీ రంగమే వేదిక.. శ్రీధర్ బాబు కృషి అమోఘం
● సుల్తానాబాద్‌లో ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు
● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 30 (వార్తాప్రభ ప్రతినిధి )** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు సుల్తానాబాద్ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంథని నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా ప్రజాసేవలో విశేష అనుభవం కలిగిన శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా తెలంగాణను పెట్టుబడులకు అనుకూల గమ్యస్థానంగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. దేశ, విదేశాల ప్రముఖ ఐటీ సంస్థలు, పరిశ్రమలను రాష్ట్రానికి ఆకర్షిస్తూ యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు మరింత సేవ చేయాలని, రాష్ట్ర అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు సాధించాలని విజయరమణ రావు ఆకాంక్షించారు. యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుండడం ఆనందదాయకమని తెలిపారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరులో అవకతవకలపై విచారణ జరిపించండి

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్



**హైదరాబాద్ : మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరవుతున్న రుణాలు, వాహన సబ్సిడీ రుణాలలో జరుగుతున్న అవకతవకలు, అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి అర్హులైన ఎస్సీ నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే విధంగా చూడాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం అజయ్ కుమార్, బోగం విష్ణులతో కలిసి వారు మాట్లాడుతూ.. రుణాల మంజూరులో అర్హత కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువతకు కాకుండా రాజకీయ పలుకుబడి, ఆర్థికవృద్ధి ఉన్న వారికి అధికారులు రుణాలను మంజూరు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రుణాలు మంజూరు చేయించేందుకు దళారులు పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇచ్చిన వారికే రుణాలు మంజూరవుతున్నాయే తప్ప అర్హులైన వారికి అందడం లేదని వారు పేర్కొన్నారు. సబ్సిడీ లోన్స్ ద్వారా వాహనాల కొనుగోలులో బోగస్ కోటేషన్లు, నకిలీ బిల్లులు, అక్రమ లావాదేవీలు జరుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని వారు తెలిపారు. ఎంపికైన లబ్దిదారులు పూర్తి జాబితా, ఎంపిక ప్రక్రియ, మంజూరైన రుణాల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండటకపోవడంతో దరఖాస్తు చేసుకున్న యువత ఆందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అనర్హులకు వెళ్లుతుండటంతో ప్రభుత్వ లక్ష్యం నేరవేరక ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత చోటు చేసుకుంటుందన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## సేవా కార్యక్రమాలతో శ్రీధర్ బాబు బర్త్‌డే సెలబ్రేషన్స్!!

కేక్ కట్.. నిరుపేదలకు అన్నదానం
ప్రజల మంత్రి... శ్రీధర్ బాబు అని పలువురి ప్రశంసలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 30 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరుపేదలకు అన్నదానం నిర్వహించి సామాజిక సేవ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. పలువురు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న శ్రీధర్ బాబు రాష్ట్ర రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ యువ నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి, ఐటీ రంగ విస్తరణలో మంత్రి శ్రీధర్ బాబు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, సీనియర్ నాయకుడు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్లు, ధీటి బాలరాజు, మోహిద్ సన్నీ, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఆరు లైన్ల ఫ్లైఓవర్ త్వరలో అందుబాటులోకి తెస్తాం.

### - ఏం.ఎల్.ఏ.అరికేపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 30 (వార్తాప్రభ):** మియాపూర్ చౌరస్తా--ఆల్విన్ కాలనీ చౌరస్తా మధ్య రూ. 530 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆరు లేన్ల ఫ్లైఓవర్,హఫీజ్‌పేట్--మియాపూర్అండర్‌పాస్,బాచుపల్లి--ఆల్విన్ చౌరస్తా అండర్‌పాస్ పనుల స్థలాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలోనే శంకుస్థాపన జరగనుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మియాపూర్,హఫీజ్‌పేట్, చందానగర్,బాచుపల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రయాణం సులభతరం అవుతుందని చెప్పారు. పనులను నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.


## ఆద్యాంతం కళాత్మకంగా ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,మే 30 (వార్తాప్రభ)** :మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. రాధా మోహన్ శిష్య బృందం అందించిన నృత్య ప్రదర్శనలు కళాభిమానులను అలరించాయి. ఈ సందర్భంగా పుష్పాంజలి,మహా గణపతిమ్,కాళీ కౌతం, శ్రీరామచంద్ర కృపాలు,ఆనంద తాండవం, శ్రీ చాముండేశ్వరి కృతి,గరుడధ్వని తిల్లాన, మంగళం వంటి అంశాలను అవంతిక,జాహ్నవి,చైత్ర, యతీశాయి,రమ్య,మనస్వి, శ్రేష్ఠ, దీక్షిత,సహస్ర,రిషిత,సమీక్ష తదితరులు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతం కళాత్మకంగా సాగి విశేష ఆదరణ పొందింది.

## ఆనంద్ బాగ్ వెంకన్నను దర్శించుకున్న రాష్ట్ర ఎన్నిక సంఘం కార్యదర్శి



**మల్కాజిగిరి : మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ను శనివారం రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి జి లింగ్యా నాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ,అనంతరం ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి శాలువా తో సత్కరించారు , తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, డా తులసి వెంకట రమణా చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్ , భక్తులు మూర్తి, శ్రీదేవి, తులసి, విజయ లక్ష్మీ, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## టీడీపీ సీనియర్లకు అక్కడ చోటు ?

: తెలుగుదేశం పార్టీలో ఇపుడు యువ సందడి ఎక్కువగా కనిపిస్తోంది. ప్రతీ మహానాడుకూ ఈసారి మహానాడుకు మధ్య తేడా కొట్టొచ్చినట్లుగా కనిపించింది. ఎక్కువగా కొత్త వారితో యువతతో మాట్లాడించారు. వారికే వేదికను ఇచ్చారు. అదే సమయంలో కొంతమంది సీనియర్లను కూడా పిలిచి పెద్ద పీట వేశారు. అయితే వీటిని చూస్తున్నపుడు టీడీపీలో ఒక కీలక మార్పు జరగబోతోంది అని అర్థం అవుతోంది రానున్నది జూనియర్ల యుగం అని కూడా అంతా అవగాహనకు తెచ్చుకుని ఇప్పటికే మానసికంగా కూడా సిద్ధం అయిపోయారు. అయితే టీడీపీలో సీనియర్లకు కూడా సముచిత స్థానం ఉంటుందని చెఉతున్నారు వారి అనుభవాలను సైతం పార్టీ వాడుకుంటుందని అంటున్నారు ఏళ్ళకు ఏళ్ళు ఏకంగా కొన్ని దశాబ్దాల పాటు పార్టీకి సేవ చేసిన సీనియర్ల నుంచి పార్టీ ఎపుడూ సరైన మార్గదర్శకత్వం పొందుతుందని కూడా చెబుతున్నారు. స్థానిక సమరంపై వైసీపీలో తర్జనభర్జన గంపగుత్తగా వారికేనా : ఇదిలా ఉంటే టీడీపీలో పలువురు సీనియర్లను గురించి ప్రత్యేకంగా వారి కోసమే పార్టీ పెద్దల సభలో చోటు కల్పిస్తుందని అంటున్నారు. పెద్దల సభ అంటే శాసన మండలి అన్న మాట. టీడీపీ కూటమికి నిజంగా రాజ్యసభ శాసనమండలిలో అదృష్టమే అని అంటున్నారు అక్కడ ఏ ఒక్క సీటు ఖాళీ అయినా అవి కూటమి పరమే కాబోతున్నాయి. ప్రస్తుతం రాజ్యసభ ఖాళీలు నాలుగు అవుతున్నాయి. కానీ టైట్ పొజిషన్ గానే ఉంది. దాంతో ఇక్కడ సీటు కోసం ప్రయత్నం చేసి విఫలం అయ్యే సీనియర్లు కానీ పార్టీతో తమకు సముచిత స్థానం కోరుకునే వారు కానీ ఎక్కువ మంది ఉన్నారు అలాంటి వారి అందరికీ పార్టీ ఎమ్మెల్సీ స్థానాలలో భర్తీ చేస్తుందని చెబుతున్నారు. ఈసారి పదుల సంఖ్యలోనే సీట్లు ఖాళీ అవుతాయని వాటిలో సింహ భాగం సీనియర్లకే అని ప్రచారం అయితే సాగుతోంది. వచ్చే ఏడాది అంటే 2027 టీడీపీ కూటమికి శాసనమండలిలో చాలా కీలకమైన ఏడాదిగా చెబుతున్నారు. ఎందుకంటే మొత్తం శాసనసభలో 58 సీట్లు ఉంటే అందులో దాదాపుగా సగానికి సగం 23 సీట్లు ఒకేసారి ఖాళీ కాబోతున్నాయి. అలా ఖాళీ అయ్యే సీట్లలో శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషెన్ రాజు కూడా ఉన్నారు. అలాగే వైసీపీ నుంచి ఎంతో మంది పదవీ విరమణ చేయబోతున్నారు. అలా మండలిలో ఒకేసారి 23 ఖాళీలు అంటే మాటలు కాదు. వాటిని భర్తీ చేసే సువర్ణ అవకాశం టీడీపీ కూటమికే దక్కబోతోంది దాంతో టీడీపీ సీనియర్ నేతలకు ఇక్కడ చోటు కల్పించేందుకు రెడీ అవుతోంది అని అంటున్నారు. ాశ్రీంశీ =ఋఎ – 'రియాక్టివ్ నుంచి ప్రొయాక్టివ్' వైపు మారాం.. ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు పెద్దలుగా ఉంటూనే : ఈ విధంగా ఆరేళ్ళ పాటు ఎమ్మెల్సీ పదవీ కాలం సీనియర్ల అనుభవానికి తగినట్లుగా ఇస్తారు అని అంటున్నారు దాంతో వారు విలువైన సూచనలు సలహాలు మండలిలో ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి మేలు చేసే విధంగా దోహదపడతారు అని అంటున్నారు. ఇలా సీనియర్లను మండలికి సర్దుబాటు చేయడం ద్వారా ఆయా నియోజకవర్గాలలో కొత్త ముఖాలను యువతను ప్రోత్సహించాలని టీడీపీ డిసైడ్ అయింది అని అంటున్నారు. మొత్తం మీద చూసుకుంటే కొత్త నీరు వచ్చి పాత నీరుని నెట్టేయడం కామన్ అయినా టీడీపీ మాత్రం సీనియర్లను గౌరవించాలనే చూస్తోంది అని అంటున్నారు అలా సీనియర్లకు భారీ ఊరట దక్కబోతోంది అని అంటున్నారు.

## ఎంబ్రాయిడరీ వర్కు లో ప్రథమ స్థానం పొందిన వాండ్రాసి తులసి కుమారి



**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకరపర్తి భావనారాయణ. కాలేజీ సమ్మర్ కోచింగ్లకు ఎన్నో ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యంగా మహిళలకు టైలరింగ్ ఎంబ్రాయిడరీ వర్క్ డ్రైవింగ్ మరెన్నో అవకాశాలను కల్పిస్తూ సమ్మర్ కోచింగ్ లో భాగంగా చిన్నపిల్లలకు వివిధ నైపుణ్య కార్యక్రమాలు అవకాశాలను అందిస్తున్న కేబీఎన్ కాలేజీ యాజమాన్యంకి చిన్నారుల తలిదండ్రులు కృతజ్ఞతలు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంబ్రాయిడరీ వర్క్ డిజైనింగ్ లో ప్రథమ స్థానం పొందిన మొదటి విజేతగా వాండ్రాసి తులసి కుమారి ని సర్టిఫికెట్ తో బహుమతితో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తోటి ఎంబ్రాయిడింగ్ డిజైన్ నేర్చుకున్న తోటి మహిళలు కి మరియు శిక్షణ తరగతులు నేర్పిన మేడమ్ కి విజేత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవి బైబిల్ శిక్షణా తరగతులు



**రెడ్డిగూడెం మే 30(వార్తాప్రభ ప్రతినిధి ):**ది గాస్పెల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా బేతేలు చర్చి రెడ్డిగూడెం నందు చిన్నారులకు వేసవి బైబిల్ శిక్షణా తరగతులు రెండో రోజు కూడా కొనసాగాయి. ఈ శిక్షణా కార్యక్రమాన్ని పాస్టర్ ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు కుటుంబ విలువలు, దైవ భీతి కలిగి ఉంటే వారి జీవితాలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు పలు రకాల పోటీలు నిర్వహించారు. ఆదివారం నాడు జరిగే ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి సుష్మా షారోను, బంకా సత్యశ్రీ, సువేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు విందు ఏర్పాటు చేశారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో రెండో వారానికి శ్రీకారం

- కాలువలు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, బ్యాక్ లేన్ల డీ-సిల్టింగ్‌పై ప్రత్యేక దృష్టి
- ప్రజల భాగస్వామ్యంతో నగరాన్ని ముంపు రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా రెండో వారంలో చేపట్టతున్న స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, ప్రధాన కాలువలు, అంతర్గత డ్రెయిన్లు, బ్యాక్ లేన్ల డీ-సిల్టింగ్ కార్యక్రమాలకు శనివారం ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం సమీపంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డా. డి. చంద్రశేఖర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు, ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కాలువలు, డ్రెయిన్లలో పేరుకుపోయిన మట్టి, చెత్త, సిల్ట్‌ను పూర్తిస్థాయిలో తొలగిస్తున్నామని తెలిపారు. నగరంలోని అన్ని సర్కిళ్ల పరిధిలో ప్రత్యేక బృందాలతో డీ-సిల్టింగ్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నాలుగు వారాలపాటు ప్రత్యేక అంశాలతో నిర్వహించబడుతోందని, మొదటి వారంలో రోడ్లు మరియు బహిరంగ ప్రదేశాల పరిశుభ్రతపై దృష్టి సారించగా, రెండో వారంలో స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, కాలువలు, బ్యాక్ లేన్ల శుభ్రత మరియు డీ-సిల్టింగ్ కార్యక్రమాలను ప్రజల సహకారంతో విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. నగరవ్యాప్తంగా డీ-సిల్టింగ్ పనుల పురోగతిని వివరిస్తూ ఇప్పటివరకు 128.91 కిలోమీటర్ల డ్రెయిన్లలో 116.56 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేసినట్లు, మిగిలిన 10.97 కిలోమీటర్ల డ్రెయిన్లలో కూడా పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రధాన కాలువల్లో 79.60 కిలోమీటర్లకు గాను 72.23 కిలోమీటర్లు, మధ్య తరహా కాలువల్లో 49.31 కిలోమీటర్లకు గాను 44.33 కిలోమీటర్ల మేర డీ-సిల్టింగ్ పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. వర్షపు నీరు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రవహించేలా డ్రెయిన్లను పూర్తిస్థాయిలో శుభ్రపరుస్తున్నామని, నగర ప్రజలు కూడా కాలువలు, డ్రెయిన్లలో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన విజయవాడ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె అర్జునరావు, చీఫ్ సిటీ ప్లాను కె సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ కె చంద్రశేఖర్, సూపరెంటెంట్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్ బయాలజిస్ట్ సత్యనారాయణ, ఇంజినీరింగ్ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత్తుతో యువత విలువైన జీవితం చిత్తు కాకూడదు..

- మాదకద్రవ్యల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి..
- విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..
- మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం..
- మాదక ద్రవ్యల అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి..
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.







**విజయవాడ, మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాదక ద్రవ్యల మత్తుతో యువత విలువైన జీవితం చిత్తు కాకూడదని మాదకద్రవ్యల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకై ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ నార్కో కోఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి సమన్వయం సమావేశం శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో డ్రగ్స్‌పై దండయాత్ర విజయం, జిల్లాలో నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఈగల్ ఆపరేషన్స్, డీ అడిక్షన్ కేంద్రం సేవలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, హాట్‌స్పాట్స్ తనిఖీలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించే వ్యక్తిని మాత్రమే కాకుండా వారికి సంబంధించిన మొత్తం కుటుంబంపై తీవ్రంగా ప్రభావాన్ని చూపుతుందన్నారు. డ్రగ్స్ సేవించడం వలన శరీరం మనస్సు సమాజిక జీవితం చిన్న భిన్నమవుతుందన్నారు. శరీరక అనారోగ్యంతో పాటు గుండె జబ్బులు కాలేయం, ఊపిరితిత్తుల సమస్యల బారిన పడి రోగనిరోధక శక్తి తగ్గడం ద్వారా ప్రాణాపాయస్థితికి చేరుకోవాల్సి వస్తుందన్నారు. మానసిక ఆందోళన జ్ఞాపకశక్తి తగ్గడం ఏకాగ్రత లోపించడం తదితర కారణాలతో డిప్రెషన్‌కి లోనై కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందులతో పాటు చట్టపరమైన చిక్కులను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలో డ్రగ్స్ ఆనవాళ్లను సమూలంగా తొలగించే సంకల్పంతో ఈగల్, పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర సమన్వయ శాఖల భాగస్వామ్యంతో పెద్దఎత్తున నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర విజయవంతమైందన్నారు. జిల్లాలోని గుర్తించిన సుమారు 150 హాట్‌స్పాట్‌ల్లో కీలకమైన ప్రాంతాల్లో రాత్రిపూట కూడా అత్యాధునిక నైట్ విజన్ డ్రోన్లతో నిఘా ఉంచాలని సూచించారు. మాదక ద్రవ్యాలపై పోరులో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. 1972 టోల్‌ఫ్రీ నంబరు గురించి ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. మాదకద్రవ్య సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ చేయిచేయి కలిపి అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈగల్ స్టాల్స్‌తో ప్రజాబాహుళ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యలను సమూలంగా నివారించేందుకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. పోలీస్ కమీషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థతో పాటు సమాజాన్ని అస్తవ్యస్తం చేసే మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్తాములు కావాలన్నారు. మాదక ద్రవ్యల సరఫరా వినియోగం చేసే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని పటిష్టమైన పోలీస్ నిఘాను ఏర్పాటు చేసి ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని గురించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యల నిర్మూలన వినూత్న కార్యక్రమాలను ఉద్యమంగా నిర్వహించి యువతలో అవగాహన కల్పిస్తున్నామని సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. హాట్‌స్పాట్ ప్రాంతాలతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లోనూ నిఘా పెంచాడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ చెల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు నివారణపై ప్న్?ప్రలలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పోలీస్ కమీషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి ఎం ఫణి దూర్జటి, డిఇవో చంద్రకళ. ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, సంక్షేమ శాఖ ముఖ్యకార్యనిర్వహణ అధికారి డా. కొల్లేటి రమేష్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఎం అనిల్ కుమార్, ప్రముఖ ఫిజియాలజిస్ట్ ఆకర్ష ఫౌండేషన్ సైకాలజిస్టులు డా. శంకర్‌రావు, నవజీవన్ బాల్ భవన్ ప్రతినిధి శేఖర్‌బాబు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కో- ఆర్డినేటర్ ఆరవ రమేష్,వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో కేబీఎన్ ప్రతిభ



**విజయవాడ పశ్చిమ మే 30:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 27 నుంచి 29 వరకు విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీల్లో విజయం సాధించిన జిల్లా జట్టు మెయిన్ టీం లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. కృష్ణవేణి చెప్పారు. శనివారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ త్వరలో జాతీయ స్థాయిలో జరగబోయే పోటీలకు ఈ చెట్టు నుంచి టీమ్ ని సెలెక్ట్ చేస్తారని చెప్పారు. హ్యాండ్ బాల్ క్రీడలో తమ విద్యార్థులు దశాబ్ద కాలంగా జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో విజయాలు సాధిస్తున్నారన్నారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావుని అభినందించారు. ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి ఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వర్ రావు విజేతలను అభినందించారు.

## గంజాయి తరలిస్తున్న 6 గురు ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు.



**కంకిపాడు మే (వార్త ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడు పోలీస్టేషన్లో సిఐ మురళీ కృష్ణ సిబ్బందితో విలేక రుల సమావేశం నిర్వహిం చారు. కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు గంజాయి సేవించేవారు అమ్మే వారిపై నిగా పెట్టి, తనిఖీలు నిర్వహించాం. ఈ నేపథ్యంలోసీలేరు నుండి గంజాయి తరలించి ఈడుపుగల్లులోని పామాయిల్ తోటలో విక్రయిస్తుండగా సీలేరుకు చెందిన కిముడు శంకర్ తో పాటు కృష్ణా జిల్లాకు సంబంధించిన మరో ఐదుగురుని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 6 కేజీల గంజాయి మరియు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర వహించిన పోలీస్ సిబ్బందిని సీఐ మురళీకృష్ణ అభినందించారు. గంజాయి కిట్లు ద్వారా గంజాయి సేవించు వారిని తనిఖీ చేసి పాజిటివ్ వచ్చిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం అవసరం మేరకు డిఅడిక్షన్ సెంటర్ కు తరలిస్తున్నామని తెలిపారు. 3 నెలల నుండి 6 నెలల క్రితం సేవించినా గంజాయి కిట్లు ద్వారా పరీక్షిస్తే ఖచ్చితమైన ఫలితాలు వస్తున్నాయి. తల్లిదండ్రులు పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని సూచించారు.

## 56 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి..





**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న 56 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో 56 మంది లబ్ధిదారులకు రూ 29 లక్షల 70 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా పశ్చిమలో పెద్ద ఎత్తున ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. ముందస్తు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు రెండేళ్ల పాలనలో పశ్చిమాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నామని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ పార్టీలకతీతంగా సేవలనందిస్తున్నామన్నారు పశ్చిమ అభివృద్ధికి మరింత మెరుగైన పాలనకు ప్రతి ఒక్కరు సలహాలు సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యే సుజనా కోరారు..

## వృత్తి నైపుణ్యాలతో ఆర్థిక స్వావలంబన





**విజయవాడ పశ్చిమ మే 30: (వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు చేతువృత్తులు మొదలైన నైపుణ్యాలలో శిక్షణ పొంది, ఆర్థికంగా స్వావలంబన సాధించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు అన్నారు. జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలోని ఎస్ కే పి వి డోకుపర్తి ఉపేంద్ర హైస్కూల్లో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్బారావు మాట్లాడుతూ పేద, దిగువ మధ్య తరగతి వర్గాల మహిళలకు నైపుణ్య ఆధారిత కోర్సులలో తప్పనిసరిగా శిక్షణ పొందాలన్నారు. ప్రిన్సిపాల్ పి. శ్యామల మాట్లాడుతూ 12 రకాల అంశాలలో 45 రోజులపాటు శిక్షణ ఇచ్చామని, మొత్తం 700 మంది మహిళలు, బాలలు ఈ శిక్షణ పొందారని చెప్పారు. ఇన్చార్జి సెక్రటరీ డాక్టర్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వారికి పాఠశాల తరఫున ఉచితంగా వేసవి శిక్షణ శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ ఆర్. హేమలత పాల్గొన్నారు. వేసవి శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు, బాలలకు అతిథులు బహుమతులు అందించారు.

## హెల్మెట్ ప్రాణం కాపాడుతుంది

**ఇబ్రహీంపట్నం సీఐ సుబ్రహ్మణ్యం**





**ఇబ్రహీంపట్నం, మే 30(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం రింగు సెంటర్ లో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ హెల్మెట్ ఆవశ్యకత గురించి ద్విచక్ర వాహనదారులకు వివరించారు. హెల్మెట్ ప్రాణాలకు రక్షణ ఇస్తుందని, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. కుటుంబ భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరు తప్పక ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు, ట్రాఫిక్ ఆర్ ఐ కృష్ణ, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నాన్న గారి మేటి మాటలు

పరిస్థితులు మారినా
అందరు చేయి విడిచినా
భగవంతుడు తోడుగా
ఉంటాడు ఖచ్చితంగా
భవిత ప్రశ్నార్థకమైనా
శూన్యంగా తోచినా
ఏమాత్రం భయపడకు
మనోనిబ్బరం వీడకు
సాహసమే ఆయుధం
సమకూర్చును విజయం
సానుకూల దృక్పథమే
ఎంతైనా అవసరమే
గుండెల్లో అనుమానం
చివరికదే పెనుభూతం



ఆదిలోనే తరిమితే
అడుగడుగునా క్షేమం

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# చేజర్ల ఆర్టీసీ బస్సులకు 'మాయరోగం'..?

**ఎప్పుడు వస్తాయో.. ఎప్పుడు వెళతాయో తెలియని దుస్థితి..**
**గంటల తరబడి నిరీక్షణ..**
**కిక్కిరిసిన బస్సుల్లో వేలాడుతూ ప్రయాణం..**
**నెల్లూరు-1 డిపో బస్సుల నిలిపివేతతో ప్రయాణికుల అవస్థలు..**

**చేజర్ల మే 30 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలో ఆర్టీసీ బస్సులకు ఏదైనా 'మాయరోగం' వచ్చిందా..? లేక అధికారులు ప్రయాణికుల కష్టాలను పూర్తిగా విస్మరించారా..? అనే చర్చ ప్రస్తుతం మండల వ్యాప్తంగా సాగుతోంది.బస్సులు ఎప్పుడు వస్తాయో ఎప్పుడు వెళతాయో తెలియని పరిస్థితి నెలకొనడంతో ఉద్యోగులు మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బస్సు కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.వచ్చిన ఒకటి రెండు బస్సులు కూడా ప్రయాణికులతో కిక్కిరిసిపోతుండ టంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వారం రోజుల క్రితం వరకు చేజర్ల మండలానికి నెల్లూరు-1 డిపో నుంచి బస్సులు క్రమం తప్పకుండా నడిచేవి.నిర్ణీత సమయాలకు రాకపోకలు సాగిస్తూ ప్రయాణికులకు ఎంతో సౌకర్యాన్ని కల్పించేవి.అయితే అకస్మాత్తుగా ఆ బస్సులను నిలిపివేసి ఆత్మకూరు డిపో బస్సులను నడపడం ప్రారంభించారు.అప్పటి నుంచి ప్రయాణికుల కష్టాలు రెట్టింపయ్యాయని స్థానికులు చెబుతున్నారు.ఆత్మకూరు డిపో నుంచి వచ్చే బస్సులకు నిర్దిష్ట సమయాలు లేకపోవడం ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది.బస్సు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వెళ్లిపోతుందో తెలియక బస్టాండ్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే బస్సుల సమయాలపై డ్రైవర్లు కండక్టర్లకే స్పష్టత లేకపోతోందని ప్రజలు



విమర్శిస్తున్నారు.సమయానికి బస్సులు రాకపోవడంతో వచ్చిన ఒక్కటి రెండు బస్సుల్లోనే భారీగా ప్రయాణికులు ఎక్కుతున్నారు. దీంతో బస్సుల్లో కాలు పెట్టేందుకు కూడా చోటు లేకుండా పోతోంది. కొందరు డోర్ల వద్ద వేలాడుతూ ప్రయాణించాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.ఇది ప్రమాదాలకు దారితీసే అవకాశముందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తోంది.అయితే బస్సుల కొరత కారణంగా మహిళలు బస్సు ఎక్కడానికే తీవ్ర అవస్థలు పడుతున్నారు.పిల్లలతో పాటు ప్రయాణించే మహిళలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉచిత ప్రయాణం కల్పించినా బస్సులు అందుబాటులో లేకపోతే ఆ పథకం ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

**అధికారులు స్పందించాలి..** చేజర్ల మండల ప్రజలు విద్యార్థులు ఉద్యోగులు వ్యాపారులు ప్రతిరోజూ బస్సులపైనే ఆధారపడు తుంటారు.ఇలాంటి పరిస్థితుల్లో బస్సు సర్వీసుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నెల్లూరు-1 డిపో నుండి చేజర్లకు ఎల్ ఎస్ ఎస్ బస్సు ఎనిమిది గంటలకి వస్తూ ఉండేది ఇప్పుడు మాత్రం టైమింగ్స్ మార్చి ఆత్మకూరు డిపో నుండి రావడంతో నెల్లూరుకు వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అలాగే గతంలో గరుడ పాస్ట్ నెల్లూరు నుండి కోటి తీర్థం వస్తూ ఉండేది.ఆ బస్సు టైమింగ్స్ మార్చడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.ఈ రెండు బస్సులు నెల్లూరు-1 డిపో నుండి చేజర్లకు ప్రయాణించే విధంగా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే నెల్లూరులో గతంలో శివ పాస్ట్ రాత్రి 9:45 నిమిషాలకి ఉండేది ఆ బస్సు తీసివేయడం వల్ల రాత్రి సమయాలలో హాస్పిటల్ కి వెళ్లిన వారు తిరిగి స్వగ్రామాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి సమయంలో నెల్లూరు నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.వెంటనే పరిస్థితిని సమీక్షించి గతంలో మాదిరిగానే నెల్లూరు-1 డిపో నుంచి బస్సులను పునరుద్ధరించాలని సమయపాలనతో బస్సులు నడిపి ప్రయాణికుల కష్టాలను తొలగించాలని మండల ప్రజలు ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరుతున్నారు.ప్రజలకు సేవ చేయాల్సిన బస్సులు ప్రస్తుతం ఎప్పుడు వస్తాయో తెలియని మాయబస్సులుగా మారాయని అధికారులు వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పశుసంవర్ధక శాఖ ఉద్యోగికి వైద్య సహాయార్థం 1 లక్ష ఆర్థిక సాయం.



**మచిలీపట్నం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఇటీవల బ్రెయిన్ క్లాట్ సమస్యతో తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. వారి వైద్య ఖర్చులకు తోడ్పాటుగా కృష్ణా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, ఉద్యోగులు సిబ్బంది స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి సుమారు 1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు , ఏపీ డీఎల్ఏ సీఈఓ డా. ఎం. శ్రీనివాస్ బాధిత ఉద్యోగి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.ఉద్యోగి త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సహోద్యోగులకు అండగా నిలవడం పశుసంవర్ధక శాఖ కుటుంబం యొక్క ఐక్యతకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాఖకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ మద్దతును తెలియజేశారు

## పది శక్తి కేంద్రాలుగా విభజన

**బిజెపి మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి**



**ఇబ్రహీంపట్నం, మే 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండలంలోని 34 బూత్ లకు సంబంధించి పది శక్తి కేంద్రాలుగా విభజించినట్లు బీజేపీ మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి రాము తెలిపారు. కేతనకొండ బీజేపీ కార్యాలయంలో మండల శక్తి కేంద్ర సమావేశం శనివారం జరిగింది. శక్తి కేంద్ర సమాచారం, ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాల పుస్తకాలను ఆవిష్కరించారు. సమావేశంలో శక్తి కేంద్ర ప్రముఖులు, నాయకులు, పదాధికారులు హాజరయ్యారు.

## వాగ్దేవి ఉమెన్స్ కాలేజ్ విద్యార్థినులకు ఏపీ పీజీసెట్

**-2026లో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంకులు**



**జగ్గయ్యపేట మే 30 (వార్తప్రభ)** ఏపీ పీజీసెట్--2026 ఫలితాలలో జగ్గయ్యపేటలోని వాగ్దేవి ఉమెన్స్ కాలేజ్ విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు.లైఫ్ సైన్సెస్ విభాగంలో ఇరుగు నిఖిత రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్ సాధించగా, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో దుర్బాకుల వాగ్దేవి రాష్ట్ర స్థాయిలో 39వ ర్యాంక్, సర్వేపల్లి పవిత్ర రాష్ట్ర స్థాయిలో 95వ ర్యాంక్ సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బుస్సా సురేష్ మరియు కరస్పాండెంట్ బుస్సా సరిత విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ విజయాలు కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచాయని పేర్కొన్నారు. విద్యార్థినుల కృషి, పట్టుదల, అలాగే అధ్యాపకుల మార్గదర్శకత్వమే ఈ విజయాలకు కారణమని తెలిపారు.అన్ని విభాగాల అధ్యాపకులు విద్యార్థినులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, వాగ్దేవి ఉమెన్స్ కాలేజ్ జగ్గయ్యపేటలో నాణ్యమైన విద్యను అత్యంత అందుబాటు ఫీజులతో అందిస్తున్న ప్రముఖ మహిళా విద్యాసంస్థ అని తెలిపారు. విద్యార్థినుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక, ఉద్యోగావకాశాలకు అనుగుణమైన కోర్సులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**కళాశాలలో అందుబాటులో ఉన్న ప్రధాన కోర్సులు** 1.ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 2.మైక్రోబయాలజీ 3.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్4. అగ్రికల్చర్5.బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్ 6.బి.ఎస్సి కంప్యూటర్ సైన్స్విద్యార్థినుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులను కూడా కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల బాలికలకు నాణ్యమైన విద్య, ఉత్తమ మార్గదర్శకత్వం, ఉన్నత విద్యా అవకాశాలు, ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని వాగ్దేవి ఉమెన్స్ కాలేజ్ జగ్గయ్యపేట యాజమాన్యం వెల్లడించింది.

## వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

- పజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశాలు జారీ చేసిన వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ విపత్తు నిర్వహణ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ (ఎన్ డి ఎమ్ ఈ డబ్ల్యూ ఎస్ ) జారీ చేసిన వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో విజయవాడ నగరంలో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున శనివారం సాయంత్రం 4 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్ని శాఖాధిపతులు, జోనల్ కమిషనర్లు, వార్డు స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నగరంలో వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, కాలువలు, కల్వర్టులు, అవుట్‌ఫాల్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూసుకోవాలని, ఎక్కడైనా అడ్డంకులు ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు.నగరంలోని లోతట్టు ప్రాంతాలు, వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అవసరమైతే ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు కార్యాచరణ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచి, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వైద్య సేవలు, ఆహారం తదితర మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, ఎస్టేట్ మరియు సంబంధిత అధికారులకు సూచించారు.పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కొండ ప్రాంతాలు, ప్రమాదకర ప్రదేశాలు, వాగులు మరియు కాలువల పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.నగరంలో భారీ వృక్షాలు కూలిపోకుండా ముందస్తుగా ప్రమాదకర కొమ్మలను తొలగించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్)ను ఆదేశించారు. అలాగే ఎక్కడైనా వృక్షాలు నేలకొరిగిన పక్షంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.పట్టణ ప్రణాళిక శాఖ అధికారులు నగరంలోని హోర్డింగులు, ప్రకటన బోర్డులు, యూనిపోల్స్ తదితర నిర్మాణాలను పరిశీలించాలని సూచించారు. స్థిరత్వం లేని, అనుమతులు లేని లేదా ప్రమాదకర స్థితిలో ఉన్న హోర్డింగులను తక్షణమే తొలగించి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.అదనపు కమిషనర్ (జనరల్) నగర ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోనల్ కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) వర్షాకాల సన్నద్ధత చర్యలు, డ్రెయిన్ల డీ-సిల్టింగ్ పనులు, మౌలిక సదుపాయాల నిర్వహణ తదితర అంశాలపై ప్రతిరోజూ సమీక్ష నిర్వహించి నివేదికలు అందించాలని కమిషనర్ పేర్కొన్నారు.జోనల్ కమిషనర్లు తమ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు, ముంపు సమస్యలు తలెత్తే ప్రాంతాలు, ప్రమాదకర నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. శాఖాధిపతులు అందరూ అప్రమత్తంగా ఉండి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన యంత్రాంగం, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు.వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవాడ నగరాన్ని సురక్షితంగా ఉంచేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు.

## నానీలిద్దరూ సంస్కారహీనులు.!

**పేర్ని, కొడాలి పై వీరంకి గురుమూర్తి ఆగ్రహం.**



**మచిలీపట్నం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైసిపి నాయకులు సంస్కారహీనులుగా తయారయ్యారని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి అన్నారు.కృష్ణాజిల్లా మచిలీపట్నం టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వీరంకి గురుమూర్తి ,కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్,టిడిపి కార్యాలయ సెక్రెటరీ, మాజీ కౌన్సిలర్ బత్తిన దాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ రెండు రోజులు పాటు జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఎంతో దిగ్విజయంగా జరిగిందన్నారు.అలాంటి కార్యక్రమం పై వైసీపీ నాయకులు మాజీ మంత్రులు పేర్ని నాని,కొడాలి నాని అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు.ఫలితంగా సంస్కారహీనులుగా ప్రజలు వారిని గుర్తిస్తున్నారన్నారు.గతం కంటే వైవిధ్యంగా ఈసారి రెండు రోజులు పాటు జరిగిన డిజిటల్ మహానాడుకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందన్నారు.కృష్ణాజిల్లాలో 74 క్లస్టర్లు ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగిందన్నారు.పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త తన సొంత ఇంటి పండుగలాగా మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేశారన్నారు.ఇలాంటి కార్యక్రమాన్ని చూసి వైసిపి నాయకులు తమ కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారన్నారు కడుపుబ్బుతో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. పేర్ని నాని ఆయనకు తోడుగా బూతుల నాని మాట్లాడుతున్న మాటలకు జనం నవ్వుకుంటున్నారన్నారు.అజ్ఞానంతో మాట్లాడుతున్న పేర్ని నాని, కొడాలి నాని లకు ఇంకా జ్ఞానోదయం కలగలేదు అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎంతో మంచి ప్రభుత్వంగా పనిచేస్తుందన్నారు.ఈ రెండేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసామన్నారు.రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించటానికి తాము సిద్ధంగా ఉన్నామని వినే దమ్ము , ధైర్యం వైసిపి నాయకులకు ఉంటే చర్చకు రావాలని ఈ సందర్భంగా గురుమూర్తి సవాల్ విసిరారు.ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనా విధానంతో మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో తెలుగుదేశం పార్టీ విజయ పరంపర కొనసాగిస్తుందన్నారుతెలుగుదేశం మహానాడు నిర్వహణ అంటే వైసిపి ప్లీనరీ తంతుగా జరగదని చెప్పారు.ఆ పార్టీ గౌరవ అధ్యక్షురాలు విజయమ్మ కే వైసిపి లో గౌరవం లేదని తెలుగుదేశం పార్టీలో అలాంటి సంస్కృతి లేదని సంస్కృతి సంప్రదాయం తెలియని వారు సంస్కారహీనులుగా పేరొందిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు పేర్ని నాని, లేదా కొడాలి నాని ఇకనైనా బుద్ధి తెచ్చుకుని మాట్లాడాలని గురుమూర్తి ఈ సందర్భంగా హితవు పలికారు

## ప్రభుత్వ అనుమతులు లేకుండా పుస్తకాల విక్రయం పేరుతో వేలకు వేలు వసూలు

**ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి - ఎస్ఎఫ్ఐ**



**జగ్గయ్యపేట మే 30 (వార్తప్రభ)** ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సోమోజు మాట్లాడుతూ జగ్గయ్యపేట మండల కేంద్రంలోని కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా వేలకు వేల రూపాయలు పుస్తకాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నాయని. పుస్తకాలు బయట కొనుక్కునే అవకాశం కూడా తల్లిదండ్రులకి ఇవ్వడం లేదని, నోట్ బుక్స్ పై తమ స్కూల్ పేర్లను ప్రింట్ వేస్తూ కనీసం పుస్తకం పైన ఎంఆర్పి ధరలు కూడా ముద్రించకుండా తమకు ఇష్టమొచ్చిన రేట్లకు పుస్తకాలు అమ్ముతున్నారని అలాంటి పాఠశాలలపై వెంటనే విద్యాశాఖ అధికారులు పుస్తకాలను సీజ్ చేసి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.అదేవిధంగా ఫీజు నియంత్రణ చట్టం ప్రకారం ఏవైతే ఫీజులు నిర్ణయించబడ్డాయో ఆ ఫీజులకు సుమారు రెండు రెట్లు ఎక్కువగా పిల్లల తల్లిదండ్రుల దగ్గర వసూలు చేస్తున్నారని. స్పార్క్, ఎలైట్ క్లాస్ రూమ్ ల పేరుతో ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆ భారాలకు విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని.ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకోకుండా ఉన్నారని. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎం ఈ చిట్టిబాబు కి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు.విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని పక్షంలో ఎస్ఎఫ్ఐ గా మండలంలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల అమ్ముతున్న మరియు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల ముందు ఆందోళన నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో షేక్ రహమత్ పాల్గొన్నారు.

## జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా. ఎన్. చి. నరసింహులు పదవీ విరమణ.



**మచిలీపట్నం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలోని జెడ్పీ కన్వెన్షన్ హాల్ జిల్లాలో పశుసంవర్ధక శాఖాధికారి డా. ఎన్. చి. నరసింహులు పదవీ విరమణ సన్మాన సభ శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది, పశువైద్యులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు సన్మానం చేశారు. నరసింహులు సుమారు 33 సంవత్సరాలపాటు పశు సంవర్ధక శాఖలో వివిధ హోదాలలో విశిష్ట సేవలందించి, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారిగా పదవీ విరమణ పొందారు. ఆయన సేవలను, క్రమశిక్షణను, అంకితభావాన్ని సభలో పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర్ నాయుడు , ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈఓ డా. ఎం. శ్రీనివాసరావు హాజరై డా. నరసింహులు సేవలను ప్రశంసించారు. శాఖ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, సహోద్యోగులు డా. నరసింహులుతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించి జ్ఞాపికలు అందజేశారు. జిల్లా పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## స్వచ్ఛ బందరు కార్యక్రమంలో భాగస్వాములవుదాం.!


**చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ హరీష్.**



**మచిలీపట్నం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛ బందరు కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ హరీష్ పేర్కొన్నారు చైతన్య కళాశాల ఎదురుగా ఉన్న రోడ్లను కళాశాల ప్రిన్సిపాల్ హరీష్ తో పాటు కళాశాల అధ్యాపకులు చీపుర్లు పట్టుకుని ఊడ్చారు.మాజీ కౌన్సిలర్ లోగిసెట్టి వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన క్లీన్ స్వీప్ కార్యక్రమాల్లో రామానాయుడు పేటకు చెందిన పలువురు ప్రజలు భాగస్వామ్యం అయ్యారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శాస్త్రి, గోళ్ళ దుర్గారావు, రామిశెట్టి వెంకటేశ్వర ప్రసాద్, ఐ రాజశేఖర్, పరిమి మురళి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరీష్ మాట్లాడుతూ,యువత తన ప్రాంతంలో ఉండే వీధులను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను చైతన్య పరచాలన్నారు మాజీ కౌన్సిలర్ లోగిశెట్టి వెంకటస్వామి మాట్లాడుతూ నగరంలో 50 డివిజన్లో క్లీన్ స్వీప్ కార్యక్రమం జరుపుతూ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగర ప్రజలు క్లీన్ స్వీప్ కార్యక్రమానికి సహకరించాలని కోరారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ


**- తప్పిన పెను ప్రమాదం**



**ఇబ్రహీంపట్నం, మే 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని మూలపాడు సెంటర్ లో శనివారం పెను ప్రమాదం తప్పింది. దొనబండ క్రషర్ నుంచి కంకర లోడుతో వస్తున్న లారీ మూలపాడు సెంటర్ లో మలుపు తిరుగుతున్న మరో లారీని ఢీకొని అదుపు తప్పి రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ముందుకు దూసుకెళ్లి మట్టిలో దిగబడింది. ఇటీవల హైవే అధికారులు ఇక్కడ షాపులను తొలగించారు. షాపులు ఉండి ఉంటే ఘోర ప్రమాదం జరిగేది. సిమెంట్ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో స్తంభం విరిగి వేలాడుతోంది. అప్పటి వరకు అక్కడే చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తి అదృష్టవశాత్తు అక్కడి నుంచి పక్కకు వెళ్లాడు. అతని వ్యాపార సామగ్రి లారీ కింద నలిగిపోయాయి. ఈ ఘటనతో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

## నూతన ఎస్సైని కలిసిన సిపిఎం నాయకులు

**అనుమసముద్రంపేట మే 30 (వార్తాప్రభ ప్రతినిధి)** ఏఎస్పేట మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన షేక్ జిలానిని ఏఎస్ పేట మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ సిఐటియు నాయకులు షేక్ గయాజ్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అస్లాం మర్యాదపూర్వం కలిసి శాలువా కప్పి సత్కరించడం జరిగినది.మండలంలో శాంతిభద్రతలను కాపాడుతూ మండల ప్రజలకు మరింత చేరువగా ఉంటూ అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా కఠిన భద్రతా చర్యలు తీసుకుంటు న్నందుకు మండల ప్రజల హర్షణ వ్యక్తం చేస్తున్నారు తెలిపారు.



# ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది

**ఎంపీడీవో శకుంతల**



**ఇబ్రహీంపట్నం, మే 30(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అని, శ్రమజీవులు అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు ఇబ్రహీంపట్నం ఎంపీడీవో శకుంతల. శనివారం నాడు శాంతివన్ యోగ ఫౌండేషన్ అధ్యక్షులు, ప్రముఖ యోగా గురువు యోగ డే మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మూలపాడు బటర్ ఫ్లై పార్క్ లో ఉపాధి కూలీలకు శనివారం యోగ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ మాట్లాడుతూ యోగ ప్రయోజనాలను గుర్తించి ప్రతి ఉపాధి కూలీ రోజూ కొంత సమయం యోగ సాధనకు కేటాయించాలని పిలుపునిచ్చారు. యోగ సాధనతో మానసిక ఒత్తిడి, ఆందోళన, కోపం తగ్గి మనశ్శాంతి, మంచి నిద్రకు మార్గం ఏర్పడుతుందన్నారు. రోజుకు కేవలం 20 నుంచి 30 నిమిషాల పాటు ప్రాణాయామం, ధ్యానం చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల ఆరోగ్యం బాగుంటే కుటుంబం, సమాజం, దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వ్యాధులు నియంత్రణలో ఉండడమే కాక, అనవసర అనారోగ్య ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్ పి డి ఓ, డి. శకుంతల అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో టీ డి పి మండల క్లస్టర్ 008 గరికపాటి శివ, డిప్యూటీ ఎమ్ పి డి ఓ, బి. ప్రసాద్, ఏ పి ఓ, ఎమ్ ప్రమీల, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్. మాధవి, మూలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గరికపాటి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ అంటేనే విద్యలవాడ - ఎంపీ కేశినేని శివనాథ్

**ఎంటర్ప్రెన్యూర్ కాదు ఆంధ్రప్రెన్యూర్ రావాలనేది ముఖ్యమంత్రి ఆలోచన**

**ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది చంద్రబాబు**


**త్వరలో ఏపీకి స్పోర్ట్స్ యూనివర్సిటీ**

**టీవీ9 , క్యాబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎడ్యుకేషనల్ ఎక్స్పోను ప్రారంభించిన ఎంపీ కేశినేని చిన్ని**



విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని లబ్బీపేట ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ నందు టీవీ9 మరియు క్యాబ్ సంయుక్తంగా నిర్వహించిన ఎడ్యుకేషనల్ ఎక్స్పోను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎంపీ చిన్నికి టీవీ9 మరియు క్యాబ్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు ఎడ్యుకేషనల్ ఎక్స్పోను ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించి ఎక్స్పోలో పాల్గొన్న అన్ని యూనివర్సిటీ స్టాల్స్ అన్నిటిని ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం ఎక్స్పో కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ చిన్ని మాట్లాడుతూ విజయవాడ అంటే విద్యలవాడ అని తాను కూడా ఒక మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థినేనని ఇంజనీరింగ్ రంగంలో విద్యార్థులు మెరుగ్గా రాణించడానికి విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రభుత్వం తో పాటు యూనివర్సిటీస్ అన్ని సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు కేఎల్ యూనివర్సిటీ లో ఒక మెకానికల్ విద్యార్థికి 88 లక్షల ప్యాకేజీ రావడం రాష్ట్రానికే గర్వకారణం అని ఎంపీ చిన్ని అన్నారు. దేశానికి కావాల్సింది ఎంటర్ప్రెన్యువర్స్ మాత్రమే కాదు అందులో ఎక్కువ మంది ఆంధ్రప్రేన్యూర్స్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న సమయంలో రాష్ట్రానికి అనేక ఇంజనీరింగ్ మరియు మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారని అందుకే ఐటీ మరియు మెడికల్ రంగాలలో విప్లవాత్మక మార్పులు జరిగాయని అన్నారు. ఇప్పుడు నూతన విధానంగా వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యూర్ అనే కొత్త విధానాన్ని ముఖ్యమంత్రి తీసుకొచ్చారు దీని ద్వారా ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంటర్ప్రెన్యూర్ రావాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచనని స్పష్టం చేశారు అటు యూనివర్సిటీలకు సంబంధించిన మాట్లాడుతూ యూనివర్సిటీల్ని కోరేది కూడా లైఫ్ స్టైల్ ఈరోజు ఉన్న పరిస్థితుల్లో మారింది కాబట్టి దానికి అనుగుణంగానే ఉన్న కోర్సులు తీసుకువచ్చి కమ్యూనికేషన్ స్కిల్స్ కు కూడా ప్రత్యేక కోర్సును ఏర్పాటు చేయాలని చేయాలని చిన్ని అన్నారు. అటు విద్యతోపాటు క్రీడాలకు కూడా అంతే విధమైన ప్రాధాన్యత ఇవ్వాలని భారత దేశంలో స్పోర్ట్స్ వల్ల బ్రహ్మాండమైన ఎకానమీ పెరిగిందని తెలిపారు. త్వరలో ఏపీకి కూడా స్పోర్ట్స్ యూనివర్సిటీ రాబోతుందని అన్నారు .అటు ఉపాధి విషయాల్లోనూ ఏపీ నంబర్వన్ గా ఉండాలన్నదే చంద్రబాబు లోకేష్ లక్ష్యమని గూగుల్ ఏఐ డేటా సెంటర్ హబ్ గా త్వరలో విశాఖ మారబోతుందని క్వాంటం కంప్యూటర్ కోర్సులతోపాటు ఏఐ మరియు రోబోటిక్స్ కోర్సులపై కూడా యూనివర్సిటీస్ ప్రత్యేకమైన దృష్టి సాధించాలని అన్నారు రతన్ టాటా పేరుతో 5 ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేశామని ఇలాంటి అవకాశాలన్నీ ఈ రాష్ట్రంలో ఉన్నాయని ప్రతి విద్యార్థి ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఈ అవకాశాలన్నీ పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు టీవీ9 ట్యాగ్ మెరుగైన సమాజం కోసం అని ఏదైతే చెప్తారో ఇలాంటి ఒక మంచి ఎక్స్పోను తీసుకురావడం నిజంగా మంచి విషయమని టీవీ9 మరియు క్యాబ్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాబోయే రోజుల్లో భావి భారత విద్యార్థుల భవిష్యత్తు యూనివర్సిటీల చేతుల్లోనే ఉందని వారిని మంచి పౌరులుగా ఈ సమాజానికి అందించాలని ఎంపీ చిన్ని ఆకాంక్షించారు.

# మర్యాదపూర్వక కలయిక



**జగ్గయ్యపేట మే 30 (వార్తప్రభ)** మండల ఎంపీడీవోగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పి. మాధవి శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల అభివృద్ధి మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై ఉక్కుపాదం!!

● పెండింగ్ కేసుల పరిష్కారమే లక్ష్యం ● నేరాల నియంత్రణ, కన్విక్షన్ శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి
● సీపీ అంబర్ కిషోర్ ఝా






**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 30 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేర నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారం, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలపై మరింత దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆయన పోలీస్ అధికారులతో కలిసి వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, వారెంట్ల అమలు, పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సమీక్షించారు. ముఖ్యంగా 2025 సంవత్సరానికి ముందు నమోదై ఇప్పటికీ పరిష్కారం కాని గ్రేవ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దర్యాప్తులో జాప్యానికి కారణాలపై అధికారులను ప్రశ్నించి, త్వరితగతిన కేసులను పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేసిన సీపీ, సాక్ష్యాల సేకరణ, నిందితుల అరెస్టుల్లో వేగం పెంచాలని సూచించారు. ప్రాపర్టీ, బాడిలీ అఫెన్స్ కేసులను చట్టబద్ధంగా, పారదర్శకంగా విచారించాలని పేర్కొన్నారు. గ్రేవ్ కేసుల పురోగతిని డీసీపీలు, అదనపు డీసీపీలు ప్రతి వారం సమీక్షించాలని ఆదేశించారు. ఆర్థిక నేరాల కేసుల్లో నిందితుల ఆస్తుల జప్తుపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించిన ఆయన, కిడ్నాపింగ్, మిస్సింగ్ కేసుల్లో బాధితులను గుర్తించడంలో జాప్యం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. ఎన్‌డీపీఎస్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను న్యాయస్థానం అనుమతితో త్వరితగతిన నిర్వీర్యం చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్, ఎన్‌డీపీఎస్ కేసుల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్థులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై దృష్టి సారించి, కన్విక్షన్ శాతం పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాల్లో భాగంగా అక్రమ ఇసుక రవాణా, గుడుంబా తయారీ, పేకాట, గుట్కా విక్రయాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని సీపీ ఆదేశించారు. ప్రజల నుంచి నేరుగా అందే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, సీపీ కార్యాలయం ద్వారా వచ్చే ఫిర్యాదులపైనా వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే అధికారులను ఉపేక్షించబోమని హెచ్చరించిన సీపీ, పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యాలయాలు, విధి నిర్వహణ ప్రాంతాల్లో హెల్మెట్ లేకుండా ఎవరికీ అనుమతి ఇవ్వవద్దని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖలో ఇంతటి బరితెగింపా? మంత్రి ఉన్నారా..

## లేక కమిషనరే సర్వాధికారా? - కామరాజ్ హరీష్



**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ నడుస్తోందా. లేక కొందరి అవినీతి సామ్రాజ్యంగా మారిందా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ ప్రశ్నించారు. శనివారం విడుదల చేసిన ఓ ప్రకటన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేవాదాయ శాఖకు అస్సలు మంత్రి ఉన్నారా లేదా? ఉంటే ఆయన కేవలం ఒక "కీలుబొమ్మ" లాగే వ్యవహరిస్తున్నారా అని మాకు అనుమానం కలుగుతోందన్నారు. గత 16 నెలల కాలంలో ఈ శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను చూస్తుంటే సామాన్య ప్రజల కళ్లు బైర్లు కమ్ముతున్నాయన్నారు.

**వందల ఎకరాల దేవుడి భూములకు ఎన్ఓసి లు** దేవుడి సొమ్మును, దేవుడి భూములను రక్షించాల్సిన అధికారులే భక్షకులుగా మారారు. ఈ 16 నెలల కాలంలోనే వందల ఎకరాల దేవాదాయ భూములకు నిబంధనలకు విరుద్ధంగా ఎన్ఓసి లు ఇచ్చిన ఘోర కలియుగాన్ని మనం చూస్తున్నాం. ఇంతటితో ఆగకుండా, రానున్న రోజుల్లో మరికొన్ని వేల ఎకరాల దేవుడి భూములకు ఎన్ఓసిలు ఇవ్వడానికి ప్రస్తుత దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ సిద్ధంగా ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

**ఒక్కరే మూడు పదవులా? నిబంధనలు ఎటు పోయాయి?** కమిషనర్ గా ఆయనే, ఏడీసీ-1 గా ఆయనే, ఏడీసీ-2 గా కూడా ఆయనే బాధ్యతలు చెలాయిస్తున్నారు. నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఒకే వ్యక్తి మూడు ఉన్నత పదవులను అనుభవిస్తూ, దేవాదాయ శాఖను పూర్తిగా భ్రష్టు పట్టించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలోని ఆలయాల్లో దేవుళ్లకు జరగాల్సిన కైంకర్యాల్లో తీవ్ర లోపాలు జరుగుతున్నాయన్నారు. ఎన్నో చోట్ల దేవుడి విగ్రహాలను ధ్వంసం చేసినా ఈ ప్రభుత్వానికి చలనం లేదన్నారు. భక్తులకు పెట్టే అన్నదానాల్లో సైతం నాణ్యత లోపించి, అవినీతి రాజ్యమేలుతోందన్నారు.

**మంత్రి ని చూస్తే జాలేస్తోంది!** వయసులో పెద్దవారు, దేవుడిపై ఎంతో భక్తి శ్రద్ధలు కలిగి నిరంతరం పూజలు చేసే మంత్రి ని చూస్తుంటే మాకు జాలి వేస్తోందన్నారు. దేవాదాయ శాఖకు సంబంధించిన ఏ కార్యక్రమంలో చూసినా కమిషనర్ రామచంద్ర మోహనే కనిపిస్తున్నారు తప్ప, మంత్రి ఉనికి ఎక్కడా కనిపించడం లేదు. మంత్రి ఉన్నారా లేక కమిషనరే ఈ శాఖకు సర్వాధికారా అని భక్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. గత 16 నెలల కాలంలో దేవాదాయ శాఖలో జరిగిన భూముల ఎన్ఓసిలు, ఉద్యోగాల ప్రమోషన్లపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక ఉన్నత స్థాయి విచారణ కమిటీని నియమించాలి. రానున్న రోజుల్లో గోదావరి పుష్కరాలు, కృష్ణా నది పుష్కరాలు సమీపిస్తున్నాయి. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన గోదావరి పుష్కరాల్లో అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన చేదు అనుభవం మనకుందన్నారు. అటువంటి తప్పిదాలు పునరావృతం కాకూడదంటే, తక్షణమే ఈ పుష్కరాల పర్యవేక్షణకు దేవాదాయ శాఖ తరపున ఒక సమర్థుడైన ఐఏఎస్ అధికారిని కమిషనర్ గా నియమించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కమిషనర్ రామచంద్ర మోహన్ పై తక్షణమే న్యాయపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవినీతిపై స్పందించకపోతే, దేవుడిని నమ్మే ఒక సాధారణ భక్తుడిగా హైకోర్టును ఆశ్రయించి అయినా సరే న్యాయపరమైన విచారణ జరిగేలా చూస్తాం అని అన్నారు. దేవుడి సొమ్మును దోచుకుంటున్న వారిపై విచారణ జరిపించేంత వరకు మా పోరాటం ఆగదని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను... వెంటనే ఉపసంహరించుకోండి.

● అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకోండి. ● జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పణ. ● ఇఫ్టూ షేక్ షావలి, పిఓడబ్ల్యూ(విముక్తి)పెర్క సునీత విజ్ఞప్తి.



**జవహర్ నగర్, మే 30: (వార్తా ప్రభ)** అంతర్జాతీయంగా ఆయిల్ ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ, కేంద్రం ప్రభుత్వం నెలలో 4 సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని ఇఫ్టు కార్యదర్శి షేక్ షావలి, పిఓడబ్ల్యూ(విముక్తి) సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి పెర్క సునీత తీవ్రంగా ఖండించారు. ఈ నెలలోనే రెండుసార్లు తెలుగు రాష్ట్రాల్లో పెట్రో ధరల పెంపుపై ఆకాల వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అధనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డికి సమస్యలను వివరించారు. గత 12 సంవత్సరాలుగా ముడి చమురు ధరలు తగ్గినప్పుడు పెట్రో ధరలు తగ్గించాల్సింది పోయి, యుద్ధం భూచిని చూపి పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. రోజురోజుకు ఆకాశాన్ని తాకిన నిత్యవసరాల ధరలతో తల్లడిల్లుతున్న సామాన్య పేద, మధ్యతరగతి ప్రజానీకంపై మరోసారి పెట్రో ధరలు పెంచడానికి సిద్దపడిన కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక చర్యలను ఖండించారు. ప్రజల నడ్డివిరిచే దుర్మార్గమైన రాజకీయ విధానాలు దేశాన్ని, దేశ ప్రజలను బడా కార్పొరేట్ సంస్థల దోపిడీకి తాకట్టుపెట్టడమేనని మండిపడ్డారు. ఒకవైపు నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం, ఆత్మహత్యలకు గురౌతున్న ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉండగా, మరోవైపు ప్రజలపై ద్రవ్యోల్బణం భారాన్ని నెట్టి, రూపాయి పతనానికి కారణమైన కేంద్ర ప్రభుత్వం అన్నిరంగాలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారని అన్నారు. చిన్న, పెద్ద పరిశ్రమలు మూతపడి కార్మికులు వీధిన పడ్డారని, ఏ.ఐ.తో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భద్రత అగమ్య గోచరంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెప్పే మాటలు, ప్రకటనలు ఆచరణకు నోచుకోవటం లేదని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని కల్లబొల్లి కబుర్లతో నిర్లక్ష్య దోరణిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రో ధరలను ఉపసంహరించి, కమర్షియల్, ఇంటి వంట గ్యాస్ ధరలు పాత ధరలకే సరఫరా చేయాలని, అమెరికా ఒత్తిళ్ళకు తలోగ్గకుండ ఆయిల్ చమురు సంక్షోభ నివారణకు ఇరాన్, రష్యా ల నుండి కొనుగోలు చేయాలని, తడిసిన పొద్దుతిరుగుడు, వడ్లు, మొక్కజొన్నల ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా, కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, పంటలు దెబ్బతిని, అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు తగిన ఎక్స్ గ్రేషియా ప్రకటించి, అన్నివిధాలా ఆదుకోవాలని ఈ సందర్భంగా షేక్ షావలి, పెర్క సునీత తదితరులు విజ్ఞప్తి చేశారు..

# అడ్డుగా ఉన్న కరెంటు తీగలు తొలగించండి

**రైల్వే ప్రయాణికుల సంఘం ప్రధాన కార్యదర్శి, జెడ్ ఆర్ యూ సీ సీ మెంబర్ నూర్**



**మల్కాజిగిరి : మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజ్ గిరి రైల్వే స్టేషన్ పడమర వైపు వున్నా మధ్య గేట్ దగ్గర స్టేషన్ స్వాగత బోర్డు కు కరెంటు తీగెలు అడ్డుగా వున్నాయి వాటిని తొలగించి అండర్ గ్రౌండ్ కేబుల్ వేయడానికి అనుమతి ఇప్పించమని కోరిన వెంటనే స్టేట్ ఎలక్ట్రికల్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి రైల్వే వారు కోరిన విదంగా చర్యలు తీసుకోమని చెప్పడం సంతోషమని, తమ విజ్ఞప్తిని మన్నించ్చినందుకు రైల్వే ప్రయాణికుల సంఘం ప్రధాన కార్యదర్శి, జెడ్ ఆర్ యూ సీ సీ మెంబర్ నూర్ ఎం యల్ ఎ కు ధన్యవాదాలు తెలిపారు.

# అల్లకల్లోలంగా ఉన్న సముద్రం..

**హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత**




**కోడూరు, మే 30 (వార్తా ప్రభ) :** ప్రస్తుతం వీస్తున్న ఈదురు గాలుల ప్రభావంతో హంసలదీవి బీచ్ వద్ద అలలు ఎగసి పడుతున్నాయి. అలల తాకిడికి సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఈ నేపద్యంలో శనివారం పాలకాయ తిప్ప కరకట్ట వద్ద బీచ్ గేట్లను మూసి వేస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ వి కే కుమార్ తెలిపారు. కావున ఈ విషయాన్ని సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న పర్యాటకులు గమనించి బీచ్ వద్దకు రావద్దని తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించిన అనంతరం మరల బీచ్ గేట్లు తెరవబడతాయన్నారు.

# కొండపల్లిలో ఘనంగా సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం

**జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ - లేబర్ కోడ్స్ రద్దుకై ఐక్య పోరాటానికి పిలుపు**



**ఇబ్రహీంపట్నం, మే 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండపల్లి మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో శనివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం. మహేష్ ఎర్రజెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు పిడికిలి బిగించి సిఐటియు జిందాబాద్, కార్మిక ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎం. మహేష్ మాట్లాడుతూ కార్మికులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. 1970 మే 30న స్థాపించిన నాటి నుంచి సిఐటియు కార్మికుల హక్కులు, న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కోసం నిరంతరం పోరాడుతోంది. 'ఐక్యత మరియు పోరాటం' అనే నినాదంతో లక్షలాది మంది కార్మికులను సంఘటితం చేసింది. నేడు పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, కాంట్రాక్టు విధానం, కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చి మతతత్వ రాజకీయాల ముసుగులో లేబర్ కోడ్స్ అమలు చేస్తూ కార్మికులను కట్టుబానిసలుగా మార్చే కుట్ర జరుగుతోంది. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కార్మికులందరూ ఐక్యంగా నిలబడాలి. సిఐటియు కేవలం కార్మికుల సమస్యలకే పరిమితం కాకుండా రైతులు, వ్యవసాయ కార్మికులు, ఇతర శ్రమజీవుల సమస్యల పరిష్కారం కోసం కూడా పోరాడుతోంది. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలను కొనసాగిస్తోందని తెలిపార. ప్రకార్పొరేట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, లేబర్ కోడ్స్ రద్దుకై మరింత ప్రతిఘటించాలి. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు ఉద్యమించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు జి.సురేష్, కార్యదర్శి టి. కృష్ణ, కోశాధికారి బి.నవీన్, ఉపాధ్యక్షులు దేవుళ్ళు, అప్పారావు, రమణ, సహాయ కార్యదర్శి రత్నారావు, సూర్యలక్ష్మి, కమిటీ సభ్యులు లక్ష్మణ, నాగేశ్వరరావు, ఎస్. శ్రీను, ప్రసాద్, లోవా రాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్షిత త్రాగునీటి ప్లాంటును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట మే 30 (వార్తప్రభ )** జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో అల్ట్రాటెక్ సిమెంట్స్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా రూ.5.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రక్షిత త్రాగునీటి (ఆర్వో) వాటర్ ప్లాంటును జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, అల్ట్రాటెక్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు ప్రయాణికులు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆర్వో వాటర్ ప్లాంట్ వద్ద యూనిట్ హెడ్ వరదరాజ శివరాజన్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, ప్లాంట్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం అత్యంత ప్రాధాన్యమైన సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. రోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే జగ్గయ్యపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ రక్షిత త్రాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. వివిధ గ్రామాలు, మండలాలు మరియు పట్టణాల నుంచి ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చే ప్రజలు ఇకపై సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని ఉచితంగా పొందగలరని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమని, అలాంటి అవసరాన్ని గుర్తించి అల్ట్రాటెక్ సంస్థ ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అల్ట్రాటెక్ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే కొనియాడారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కోసం షెడ్లు నిర్మించడం, పాఠశాలలు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, ప్రహరీ గోడల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని గుర్తు చేశారు.

## 3వ తేదీ నుండి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాలు..



**గుడివాడ,మే 30 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద జగన్నాధపురంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ధర్మకర్తల మండలి సమావేశమును కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు సమక్షంలో చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం నందు తొలుత దేవస్థానం యొక్క జమా ఖర్చులను పరిశీలించి ఆమోదించుట జరిగినది. దేవస్థానం యొక్క అభివృద్ధి పనుల గురించి చర్చించుట అలాగే ది.24.06.26 నుండి ది.29.06.26 వరకు నిర్వహించు వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవముల ఏర్పాట్లు గురించి చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవముల ముందస్తు కరపత్రమును చైర్మన్ మరియు ధర్మకర్తల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల సభ్యులు నిమ్మగడ్డ వెంకట రామకృష్ణారావు, చందు శ్రీనివాసరావు, పి. రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, కొడాలి విజయలక్ష్మి, గూడపాటి సుజాత, పంతంగి హేమ, జోగి సాంబశివరావు, అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బి.సి. చైతన్య వేదిక ఆధ్వర్యంలో బహుజన మాట - పాట




**గుడివాడ,మే 30 (వార్తాప్రభ) :** శనివారం గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం 3 -6 -2026, బుధవారం, విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు బహుజన మాట - పాట సాంస్కృతి చైతన్య కార్యక్రమంనకు బిసి ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు అందరూ కలిసి ఈ సమావేశాన్ని విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది. కార్యక్రమ బ్రోచర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు అగస్తి ఆది విష్ణు, ప్రధాన కార్యదర్శి గులిపల్లి ప్రభాకర్, గౌరవ సలహాదారులు బండారు రాధాకృష్ణ, సీనియర్ బీసీ నాయకులు చింతలూరు సత్యనారాయణ, తమ్మనేని రామ్మోహన్ రావు, సబ్బాని రంగారావు, ఎమ్మార్ మోహన్ రావు, మిరియాల చంద్రశేఖర రావు, లోయ రాధాకృష్ణ, కల్వకుంట శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా... ఉల్లాసంగా కొనసాగుతున్న క్రికెట్ పోటీలు..




**చల్లపల్లి/అవనిగడ్డ,మే 30 (వార్తాప్రభ) :** రావెళ్ళ కృష్ణ మెమోరియల్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా కొనసాగుతున్నాయి. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా రావెళ్ళ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు,ఆర్ కె కన్వెన్షన్ అధినేత రావెళ్ళ ఉదయ్ కుమార్ రావెళ్ళ కృష్ణ మెమోరియల్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.చల్లపల్లి మండలం మంగళాపురం రోడ్డులో జరుగుతున్న ఈ పోటీల్లో శనివారం పది జట్లు ఐదు మ్యాచ్ లు ఆడాయి.ప్రతి మ్యాచ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఆటగాడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు తో సత్కరించారు.చల్లపల్లి డిసి చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ చేతులు మీదగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మెమెంటో అందజేశారు.రావెళ్ళ కృష్ణ సేవా సమితి ప్రతినిధులు తదితరులు పోటీలను పర్యవేక్షిస్తున్నారు.


## భీమవరం శాసనసభ్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న కొప్పినీడి



**కృత్తివెన్ను,మే 30 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) చైర్మన్ మరియు భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) జన్మదిన సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరియు వారి సోదరుడు కొప్పినీడి సూర్యప్రకాష్ వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పేద విద్యార్థుల కొరకు పుస్తకాలను అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వదుపు గోపి పులపర్తి బాబి ఆగిశెట్టి సాయిజీ రావు భీమాల శ్రీరామ్మూర్తి మరియు వేలాదిమంది మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి భక్తుల విరాళాలు..





**గుడివాడ,మే 30 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించినా మరియు దూరప్రాంత భక్తులకు నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమమునకు గుడివాడ వాస్తవ్యులు కీ.శే. గౌడవర్తి కృష్ణ మూర్తి జ్ఞాపకార్థం వారి భార్య శ్రీమతి విజయలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు శాశ్వత అన్నదాన పథకమునకు రూ॥ 10,116/- విరాళముగా అలాగే సాయి మేఘన మరియు కుటుంబ సభ్యులు శనివారము నిర్వహించే అన్నదానము నకు రూ॥ 5,116/- విరాళముగా ఆలయ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్, కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు మరియు ధర్మకర్తల మండలి సమక్షంలో అందజేసియున్నారు. విరాళ దాతలకు శ్రీ స్వామివారి దేవస్థానం అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదములను అందజేసి ఉన్నారు. సదరు నగదు సొమ్మును శాశ్వత అన్నదాన పథకం ఎఫ్‌డిఆర్ గా స్వామివారి దేవస్థానం పేరుగల బ్యాంకు నందు డిపాజిట్ చేయబడునని కార్యనిర్వహణ అధికారి తెలియజేసినారు. పై కార్యక్రమాల్లో ధర్మకర్తల మండల సభ్యులు నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, చందు శ్రీనివాసరావు, జోగి సాంబశివరావు, పి రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, గూడపాటి సుజాత, కొడాలి విజయలక్ష్మి, పంతంగి హేమ విరాళ దాత యొక్క కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైకాసి విశాఖం సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి విశేష పూజలు...





**కృత్తివెన్ను,మే 30 (వార్తాప్రభ) :** వైకాసి విశాఖం సందర్భంగా బంటుమిల్లి మండలం జానకిరాంపురం గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి శనివారం ఘనంగా విశేష అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ పూజా కార్యక్రమాలను మద్దేటేపల్లి వాస్తవ్యులు సోమరాజుపల్లి ఈశ్వర నాగకుమార్ శర్మ ఆధ్వర్యంలో వైదిక పద్ధతిలో నిర్వహించారు. కార్యక్రమంలో అర్జా సత్యనారాయణ దంపతులు, అర్జా ఉమాశంకర్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గంగిశెట్టి దేవానంద్ మాట్లాడుతూ, వైకాసి విశాఖం శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి అవతార మహోత్సవ దినంగా విశేష ప్రాముఖ్యత కలిగి ఉందని తెలిపారు. భక్తులందరూ స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆకాంక్షించారు.అదేవిధంగా, బంటుమిల్లి వాస్తవ్యులు శ్రీ తమ్మన శ్రీరామచంద్రమూర్తి దంపతులు ఆలయానికి ఇత్తడి నాగేంద్రస్వామి పడగను భక్తిశ్రద్ధలతో బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మరియు భక్తులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గంగిశెట్టి దేవానంద్ మాట్లాడుతూ, వైకాసి విశాఖం శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి అవతార మహోత్సవ దినంగా విశేష ప్రాముఖ్యత కలిగి ఉందని తెలిపారు. భక్తులందరూ స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆకాంక్షించారు.

## గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టిక ఆహారం తప్పనిసరి

- లీ ఫార్మా, లీ హెల్త్ డొమైన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం
- 120 మందికి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ.. ఆరోగ్యంపై అవగాహన






**విశాఖపట్నం,మే 30 (వార్తాప్రభ) :** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టిక ఆహారం తప్పనిసరిగా అందించాలని, మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పిలుపునిచ్చారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం సమాజం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్, దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ ఎన్జీవోల ఆధ్వర్యంలో ఏఎస్ఆర్ కాలనీ తాటిచెట్లపాలెం ప్రాంతంలో ప్లాస్టిక్ ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న సుమారు 120 మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులకు లీ హెల్త్ డొమైన్, ఫౌండేషన్ స్మూత్ వర్క్ ప్రాజెక్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ మహిళలు నిత్యం ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని, పోషకాహార పదార్థాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల పోషణ విషయంలో కుటుంబ సభ్యులు శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సరోజిని, పోషకాహార నిపుణులు మాధురి, క్రాంతి, జీఎన్ఎం భాగ్యలత, పావని, డీఎండబ్ల్యూఎస్ సీఈఓ శాంతి, అరుణ, ఈశ్వర్‌రావు, కమ్యూనిటీ లీడర్ గౌరీష్, డీబీఆర్సీ జిల్లా కోఆర్డినేటర్ నిఖిల, సిటీ కోఆర్డినేటర్లు అజయ్, ధనలక్ష్మి, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఆరోగ్య, పోషకాహార కార్యక్రమం ద్వారా గర్భిణీలు, తల్లులు, చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు వారికి అవసరమైన పోషక సహాయం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## పెనుగంచిప్రోలులో తీవ్ర విషాదం


- వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల కు పితృవియోగం
- ఆదర్శ ఉపాధ్యాయులు "వేల్పుల దాసు " కన్నుమూత



**పెనుగంచిప్రోలు,మే 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు పుర ప్రముఖులు, విద్యా రంగంలో తనదైన ముద్ర వేసిన ఆదర్శ ఉపాధ్యాయులు వేల్పుల దాసు(94) శనివారం మధ్యాహ్నం కన్నుమూశారు. ఆయన మృతితో పెనుగంచిప్రోలు పరిసర ప్రాంతాల్లో తీవ్ర విషాదఛాయలుఅలుముకున్నాయి. విద్యాదాతగా సుదీర్ఘ సేవలు, వేల్పుల దాసు స్థానిక కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సుదీర్ఘకాలం పాటు ఉపాధ్యాయులుగా సేవలందించారు. క్రమశిక్షణ, నిబద్ధత గల గురువుగా ఆయన ఈ ప్రాంతంలో గుర్తింపు పొందారు. నాడు ఆయన చేతుల్లో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు సమాజంలో అత్యంత ఉన్నత స్థానాల్లో స్థిరపడటం విశేషం. కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మహోన్నత వ్యక్తిగా ఆయన అందరి హృదయాల్లో నిలిచిపోయారు.

**ఉన్నత స్థానాల్లో పిల్లలు ---- ప్రముఖుల పరామర్శ..** దాసు కి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.?పెద్ద కుమారుడు వేల్పుల రవికుమార్ ప్రస్తుతం రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైస్సార్సీపీ) అధికార ప్రతినిధిగా రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. రెండవ కుమారుడు వేల్పుల రత్నకుమార్ విశాఖపట్నంలో రైల్వే శాఖలో ఉన్నతాధికారిగా సేవలందిస్తున్నారు. కుమార్తె కూడా విశాఖపట్నంలోనే స్థిరపడ్డారు. విద్యావేత్తగా, సమాజ సేవకుడిగా దాసు సంపాదించిన కీర్తి, ఆయన పిల్లల ఉన్నత స్థానాల ద్వారా నేటికీ ప్రతిబింబిస్తోంది. ఆయన మరణవార్త వినగానే స్థానిక రాజకీయ నాయకులు, విద్యాశాఖ అధికారులు, పూర్వ విద్యార్థులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సంతాపం వ్యక్తం చేస్తున్నారు.గత సంవత్సరం 28-9-2025 న నూతల పాటి పంక్షన్ హాలో 1979-1980 వ సంవత్సరం లో 10 వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఈ వేల్పుల దాసు మాస్టారు ను ఘనంగా సన్మానం చేసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.. ప్రస్తుతం దాసు పార్థివ దేహాన్ని పెనుగంచిప్రోలు తూర్పు బజారులోని వారి స్వగృహంలో సందర్శనార్థం ఉంచారు. బంధుమిత్రులందరి సమక్షంలో... ఆదివారం (మే 31) సాయంత్రం 4:00 గంటలకు వారి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు ఆయన పెద్ద కుమార్డు వేల్పుల రవికుమార్ తెలిపారు. వేల్పుల దాసు మృతి పట్ల పెనుగంచిప్రోలు విద్యా సంస్థల ప్రతినిధులు, పలువురు రాజకీయ విశ్లేషకులు గాఢ విచారం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

## శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తజనం...



**గుడ్లవల్లేరు,మే 30 (వార్తాప్రభ) :** మండు వేసవిలో సైతం మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తజనం తండోపతండాలుగా బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

## ఏపీ పీ.జీ సెట్-2026 లో ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**పెడన,మే 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర పీ.జీ ప్రవేశ పరీక్ష 2026 లో గణితశాస్త్ర విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడమే కాకుండా వివిధ సబ్జెక్టులలో పది లోపు 8 ర్యాంకులు సాధించిన ఆదిత్య పీ. జీ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రాష్ట్ర పీ.జీ ప్రవేశ పరీక్ష-2026 లో వివిధ సబ్జెక్టుల్లో టాప్ ర్యాంకులు సాధించిన ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాల విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్. నాయుడు అభినందించారు. 1 నుండి 10 లోపు గణితశాస్త్ర విభాగం నుండి స్టేట్ ప్రథమ ర్యాంకు కాళ్ళకూరి నరేంద్ర శర్మ 2వ ర్యాంకు బాల ఫణీంద్ర కుమారి 4వ ర్యాంకు కె జ్యోతిక డి. అమృత సాయి వల్లి 6వ ర్యాంకు ఏం నాగ దుర్గ 7వ ర్యాంకు కె మహా లక్ష్మి 8వ ర్యాంకు ఎస్ భవాని మరియు బి.ఎస్. సి కంప్యూటర్ సైన్స్ విభాగం నుండి 8వ ర్యాంకు సి. గీత నందిని ర్యాంకులు సాధించారు మరియు 11 నుండి 100 లోపు గణితశాస్త్ర విభాగంలో విభాగం నుండి 17 కంప్యూటర్ సైన్స్ విభాగం నుండి 21 స్టాటిస్టిక్స్ విభాగం నుండి 6, బి.ఎస్. సి కెమిస్ట్రీ విభాగం నుండి 4 ఇంగ్లీష్ విభాగం నుండి 3 లైఫ్ సైన్స్ విభాగంలో 2 కామర్స్ విభాగం నుండి 3 ర్యాంకు లను ఆదిత్య డిగ్రీ పీ.జీ కళాశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. ఎన్ శేషారెడ్డి టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్. నాయుడు ర్యాంకర్లను అభినందించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర విభాగం లో మొదటి ర్యాంక్ సాధించిన కాళ్ళకూరి నరేంద్ర శర్మ ను టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను శిక్షణ నిచ్చిన అధ్యాపకులను ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీ డా. ఎన్ సుగుణా రెడ్డి కళాశాలల ప్రిన్సిపాల్స్ వైస్ ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు అభినందించారు.

## విత్తనాల షాపులు తనిఖీ చేసిన ఏవో రాజ్యలక్ష్మి



**విస్సన్నపేట,మే 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఖరీఫ్ పంట ప్రారంభమవుతున్న శుభకరంలో మండలంలోని విత్తనాల షాపులను మండల వైద్యాధికారిణి జి రాజ్యలక్ష్మి తనిఖీలు నిర్వహించారు. షాపుల లైసెన్సులు, ఇన్వాయిస్లు బిల్లులు స్టాక్ రిజిస్టర్ తదితరాలను పరిశీలించారు. విత్తనాల స్టాకు వచ్చిన సమయంలోనే ఏవో కార్యాలయానికి రిపోర్ట్ చేయాలన్నారు. డీలర్లు విత్తనాల అమ్మకాలు రైతన్నలకు జరిపే సమయంలో నాసిరకం మరియు లూజ్ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు బిల్లు తప్పనిసరిగా అడిగి తీసుకోవాలన్నారు. వరి విత్తనాల నమూనాలను నాణ్యత పరీక్ష నిమిత్తం విత్తనాల పరీక్షా కేంద్రానికి పంపిస్తున్నట్లు ఆమె మీడియా ప్రతినిధులకు తెలియజేశారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన హుండీ ఆదాయం 92 లక్షలు....





**పెనుగంచిప్రోలు,మే 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు శనివారం హుండీ లెక్కింపు జరిగినది. 60 రోజులకు గాను శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సాధారణ ఖాతా ద్వారా 91,95,850/- రాగా, మిశ్రమ బంగారం:-25 గ్రాములు,మిశ్రమ వెండి:-380 గ్రాములు వచ్చింది అని,విదేశీ కరెన్సీ యూఎస్ ఏ :-123 డాలర్స్,లండన్:-30 పౌండ్స్,బ్రెజిల్ :- 20 డాలర్స్, సెంట్రల్ బ్యాంకు అఫ్ లైబ్య 6 డినర్స్ వచినవి అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి. మహేశ్వర రెడ్డి ఒక ప్రకటన చేశారు.ఈ హుండీ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి జయ ప్రకాష్ బాబు, కార్యనిర్వాహణ అధికారి బి.వి సుబ్బా రావు,డిప్యూటీ కమిషనర్ మరియు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మహేశ్వర్ రెడ్డి,దేవస్థాన సిబ్బంది మరియు సేవా సమితి సభ్యులు హోమ్ గార్డులు తదితరులు పాల్గొన్నారు.

# రాతి క్వారీలలో ఆగని రిగ్ బ్లాస్టింగ్..!

- నిబంధనలకు విరుద్ధంగా రిగ్ బ్లాస్టింగ్ లు
- నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న రెవిన్యూ, మైనింగ్ శాఖ అధికారులు
- చోద్యం చూస్తున్న మైనింగ్,రెవిన్యూ శాఖ జిల్లా ఉన్నతాధికారులు.







**జి.కొండూరు,మే 30 (వార్తాప్రభ) :** రాతి క్వారీలలో అనుమతులులేని రిగ్ బ్లాస్టింగులతో ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు, మండల పరిధిలోని లోయ గ్రామాలు దద్దరిల్లి పోతున్నాయి.ఈ రాతి క్వారీలలో నిబంధనలకు విరుద్ధంగా రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తున్నా రెవిన్యూ, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదు. రాతి క్వారీలలో 150 నుంచి 200 అడుగుల మేర రిగ్ బోర్లు వేసి జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రికల్ డిటోనేటర్లతో పాటు ఇతర పేలుడు పదార్థాలను ఉపయోగించి కొండలను పేల్చడం వల్ల ఆ భీకరమైన ధ్వనులకు భూమి కంపించి చుట్టుప్రక్కల సుమారు 10 కిలోమీటర్లు పరిధిలో ఉన్న పక్కా గృహాలు, భవనాలపై వత్తిడి పెరగటంతో గోడలు బీటలు వారుతున్నాయి. కిటికీల తలుపులు శబ్దం చేస్తూ ఒక్కోసారిగా అటూ ఇటూ కొట్టుకుంటున్నాయి.ఇంటిలో ఉన్నవారు భూ ప్రకంపనాలకు ఉలిక్కి పడుతున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలు సైతం హడలిపోతున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులకు కనీసం చీమ కుట్టినట్లైనా లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాయంత్రం 6 గంటలు అవుతుందంటేనే ప్రజలు భయపడుతున్నారు. రాతిక్వారీలలో క్వారీల నిర్వాహకులు ట్రాక్టర్లకు అమర్చిన కంపర్సన్ల తో రిగ్ బోర్లు వేస్తున్నారు.ఆ తరవాత అతి శక్తి వంతమైన జిలెటిన్ స్టిక్స్ మందును వాడి బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్నా రు. రిగ్ బోర్లు వేయడం నిబంధనలకు విరుద్ధమని తెలిసినా క్వారీల యజమానులు అవేమి పట్టించుకోకుండా ప్రతిరోజు సాయంత్రం 6 గంటలు దాటిన తరువాత రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తున్నారు. దీనివల్ల లక్షలాది రూపాయలతో నిర్మించుకున్న భవనాలు దెబ్బతిని శిథిలావస్థకు చేరుతున్నాయి.

**జి.కొండూరు లో.....** మండలంలోని గడ్డమణుగు లోయ ప్రాంతంలో క్వారీలు దక్కించుకున్న వారు, లీజు దారులు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. ఇష్టానుసారంగా బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్నా రు.భారీ ఎత్తున రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తూ ఖనిజ సంపద ను కొల్ల గొడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.అటు మైనింగ్ శాఖా అధికారులు గానీ, ఇటు రెవిన్యూ శాఖా అధికారులు గాని పట్టించుకోక పోవడంతో కోట్లకు పడగెత్తుతున్న క్వారీల నిర్వాహకులు వారి వారి పనులు చక్కబెట్టుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు.మరోవైపు మైనింగ్, రెవిన్యూ శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది.కొంత మంది అవినీతి అధికారుల కారణంగానే ఈ విధంగా జరుగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.జి.కొండూరు మండలంలో సుమారు 30 కి పైగా గ్రానైట్, గ్రావెల్ క్వారీలు ఉన్నాయని అధికారుల గణాంకాలు చెబుతున్నా యి.అయితే వీటిలో కొన్ని క్వారీలకు అనుమతులు, రెన్యూవల్స్ లేవని మైనింగ్ అధికారులు చెబుతున్నారు.పరిధికి మించి గ్రానైట్ క్వారీలను ఆక్రమించి ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారని వారంటున్నారు.

**కార్మికులతోనే బ్లాస్టింగులు:** రాతి క్వారీలలో నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే బ్లాస్టింగ్ లు చేయాలి.అలా కాకుండా క్వారీలలో పనిచేసే కార్మికులతోనే బ్లాస్టింగులు చేయిస్తున్నారు. నైపుణ్యం లేని సిబ్బందిని వాడటం వలన అక్కడ పనిచేసే వారికి కూడా ప్రాణాపాయం పొంచిఉంది.ఇప్పటికైె నా ప్రభుత్వం స్పందించి రాతి క్వారీలలో అనుమతులు లేకుండా రిగ్ బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్న క్వారీ యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బంటుమిల్లి ప్రధాన కాలువ మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్...



**కృత్తివెన్ను,మే 30 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం చివరి ఆయకట్టు వరకు సాగునీరు త్రాగునీరు అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గత పాలకుల నిర్లక్ష్యంతో ఎలాంటి మరమ్మతులకు నోచుకోని మరియు జాతీయ రహ దారి నిర్మాణ సమయంలో ధ్వశీసం అయ్యి, నీటి ప్రవాహనికి తీవ్ర ఆట ంకాలు తో వున్న బంటుమిల్లి కాల్వ చివరి అయకట్టు వరకూ సాగు నీరు, ప్రతి గ్రామానికి త్రాగు నీరు సమృద్ధిగా ఇవ్వాలనే సంకల్పంతో, కూటమి ప్రభుత్వంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నిధులు తీసుకు వచ్చి,చిన పాండ్రాక నుండి లక్ష్మీపురం వరకూ పూర్తి స్థాయిలో గత వారం నుండి జరుగుతున్న తవ్వకం పనులు ప్రారంభిం చారు. శనివారం నాడు కృతివెన్ను మండలం యండపల్లి వరకూ జరిగిన పనులను నాయకులు,రైతులతో పర్యవేక్షించి నీటి విడుదల కు ఇబ్బంది రాకుండా పనులు వేగవంతం చేయాలని అధికారులకను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయుకులు పాల్గొన్నారు

## వేసవి శిక్షణ తరగతుల ప్రగతిని పరిశీలించిన రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు



**విజయవాడ, మే 30 (వార్తాప్రభ) :** స్థానిక మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో విశేష స్పందనతో అత్యుత్సాహంగా జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులను ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు విజిట్ చేసి శిక్షణ తరగతులను పరిశీలించుట జరిగినది. ఆయన చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు. శిక్షణ తరగతులు రాష్ట్రమంతా విజయవంతంగా కొనసాగుతున్నా యని చిన్నారుల్లో ప్రతిభ సృజనాత్మకత మరియు క్రమశిక్షణ పెంపొందించడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ తరగతుల ద్వారా విద్యార్థులు విద్య తో పాటు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, కళలు, సాంస్కృతిక అంశాలు మరియు వివిధ నైపుణ్యాలు నేర్చుకుంటున్నారని కొనియాడారు. శిక్షణ ఇస్తున్న రిసోర్స్ పర్సన్స్ ను విజయవంతంగా కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రంథాలయ అధికారి కె.రమాదేవిని మరియు సిబ్బందిని అభినందించారు. ఇంకొక ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం ఎస్ బేగ్ మాట్లాడుతూ వేసవి శిక్షణ తరగతుల్లో ముఖ్యంగా పిల్లలు మొబైల్ ఫోన్ వాడకం తగ్గించి తమ సమయాన్ని పుస్తక పఠనం, ఆటలు మరియు స్నేహపూర్వక సంబంధాలు పెంపొందించుకోవటం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవటం వంటి అనేక మంచి గుణాలు ఈ సమ్మర్ క్యాంపు ద్వారా అభివృద్ధి చెందుతాయి అందువల్ల సమ్మర్ క్యాంపులు విద్యార్థులు సమగ్ర వికాసానికి ఎంతో ఉపయోగపడతాయి అని తెలియజేశారు. అనం తరం గిన్నిస్ అవార్డు తీసుకున్న కుసుమ గారు ఊలు తో చేసిన జాతీయ జెండా అతిధులకు చూపించి బహు కరించారు. చిన్నారులకు ఊలు తో ఫ్లవర్ అల్లిక నేర్పించారు. ఆమె ప్రతిభకు ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కే రమాదేవి, సిబ్బంది వై ధనలక్ష్మి , రిసోర్స్ పర్సన్స్ వి సుమతి, కుమారీ చైత్రిక , ఝాన్సీ, రాజీవ్ , వివిధ స్కూల్స్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,మే 30 (వార్తాప్రభ) :** స్థానిక టీడీపీ కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కుల ను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం పంపిణీ చేసారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన, గూడూరు పెడన పట్టణ పరిధిలో 33 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ 14.24 లక్షలు మంజూరు కావడం విశేషమని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు.. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దుతున్నామని ఇందు కోసం పలు ప్రాంతాలలో సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని,అలాగే సరఫరాలో అంతరాయం కలుగకుండా ప్రత్యేక విద్యుత్ లైన్లు కూడా వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు..

## యాదవ నిత్యా అన్నదాన సత్రాన్ని సందర్శించిన ఎంపీ బైరెడ్డి శబరి





**శ్రీశైలం,మే 30 (వార్తాప్రభ) :** నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి శ్రీశైలం విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సత్ర నిర్వాహకుల్లో ప్రముఖులైనటువంటి దాత అన్యబోయిన నారాయణ యాదవ్ పిలుపు మేరకు భగవాన్ శ్రీకృష్ణ అఖిల భారత యాదవ నిత్యాన్నదాన సత్రానికి విచ్చేశారు. వారు సత్రం యొక్క వివిధ అంశాల గురించి తెలుసుకొని నిర్వహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఎంపీ శబరి ని సత్ర కమిటీ ముఖ్య బాధ్యులు నారాయణ యాదవ్ శాలువతో ఘనంగా సత్కరించినారు. వీరితోపాటు సత్ర స్టాఫ్ మేనేజర్ శివ, లోకేష్ వెంకటేష్ కృష్ణ శీను మరియు మహిళా స్టాఫ్ స్టాఫ్ అందరూ కూడా కలిసి ఎంపీ ని ఘనంగా సన్మానించి తమ సత్రానికి విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మహిళా పారిశ్రామికవేత్తలకు మార్కెటింగ్ భరోసా కల్పించాలి..

- రతన్ టాటా హబ్ (ఆర్‌టిహెచ్) ద్వారా శిక్షణ అందిస్తాం..
- ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలి..
- ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త లక్ష్యంలో భాగస్వాములుకండి..
- జిఎస్‌టి, ఎఫ్ఎస్‌టి రిజిస్ట్రేషన్ తప్పక పాటించాలి..
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.



**విజయవాడ,మే 30 (వార్తాప్రభ) :** పొదుపు సంఘాల మహిళలకు పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించి తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఏర్పాటు చేసిన రతన్ టాటా హబ్ (ఆర్‌టిహెచ్) పట్టణ స్వయం సహాయక సంఘం ( మెప్మా) మహిళలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా స్వయం ఉపాధి రంగంలో మరింత ముందుకు సాగేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మెప్మా పొదుపు సంఘాల మహిళలు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేందుకు శనివారం కలెక్టరేట్‌లోని ఎవిఎస్ రెడ్డి సమావేశ మందిరంలో మెప్మా అధికారులు టౌన్ లెవల్ ఫెడరేషన్ ఏరియా లెవల్ ఫెడరేషన్ సభ్యులతో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విజయవాడ, జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరులలో 14 పట్టణ స్థాయి సమాఖ్యలు పనిచేస్తున్నాయన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల నైపుణ్యాభివృద్ధి కోసం రతన్ టాటా హబ్ (ఆర్‌టిహెచ్) ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఉత్పత్తుల తయారీ, నాణ్యత ప్రమాణాలు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై మహిళలకు అవగాహన కల్పించి వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనదే లక్ష్యమన్నారు. ప్రభుత్వం పొదుపు సంఘాలలోని మహిళలకు ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున గ్రూపు మొత్తానికి 20 లక్షల రూపాయలను ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. మంజూరైన ఋణాలను సభ్యులు వ్యతిగత మరియు ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని ఇది ఎంత మాత్రము సమంజసం కాదన్నారు. తీసుకున్న రుణ సదుపాయాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి యూనిట్లను విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఇందుకు రతన్ టాటా హబ్ ద్వారా శిక్షణ అందించి “ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త” లక్ష్యంలో మహిళలను భాగస్వాములుగా చేయాలని మెప్మా సమాఖ్య సభ్యులకు సూచించారు. ఎన్‌టీఆర్ జిల్లాలో ఏడాదికి వెయ్యి కోట్లకుపైగా జీవనోపాధి ఋణాలు మహిళలకు అందుతున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ స్వయం సమృద్ధితో సగర్వంగా నిలబడేలా చేయడంలో మహిళలకు చేయూతనివ్వాలని కోరారు. వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే ప్రతి యూనిట్ తప్పనిసరిగా జీఎస్‌టీ, ఎఫ్ఎస్‌టి తదితర సంబంధిత రిజిస్ట్రేషన్లు పొందాలని, చట్టబద్ధమైన విధానాలను పాటించడం ద్వారా వ్యాపార విస్తరణకు అవి మరింత దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో వీఎంసి యుసిడి ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రశేఖర్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పి. మురలి కృష్ణప్రసాద్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మీనాక్షి కార్యదర్శి నజీమున్నీసా, జిల్లాలోని పట్టణ సమాఖ్యల అధ్యక్షులు మెప్మా సిబ్బంది ఎస్. సుధరాణి, ఎవిఎన్ సుగుణ, కె. కవిత, శ్రీ దుర్గా, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## నాస్తికత్వం మానవకేంద్ర జీవన విధానం: డా. సమరం

- నాస్తిక కేంద్రంలో రెండు రోజుల శిక్షణ శిబిరం ప్రారంభం



**విజయవాడ,మే 30 (వార్తాప్రభ) :** విజయవాడ బెంజ్ సర్కిల్‌లోని నాస్తిక కేంద్రంలో నిర్వహిస్తున్న రెండు రోజుల నాస్తిక శిక్షణ శిబిరం శనివారం ప్రారంభమైంది. శిబిరాన్ని ప్రారంభించిన నాస్తిక కేంద్రం చైర్మన్ డాక్టర్ సమరం మాట్లాడుతూ, ఆస్తికత్వం దైవకేంద్ర సిద్ధాంతమైతే నాస్తికత్వం మానవకేంద్ర సిద్ధాంతమని పేర్కొన్నారు. దేవుడిపై ఆధారపడే జీవన విధానానికి బదులుగా, స్వీయ బాధ్యత, శాస్త్రీయ దృక్పథం, మానవతా విలువలు, సమానత్వం, స్వేచ్ఛాయుత ఆలోచనలను పెంపొందించే జీవన విధానమే నాస్తికత్వమని వివరించారు. గోరా ప్రతిపాదించిన సానుకూల నాస్తికత్వం సమాజ నిర్మాణానికి అవసరమని, భయాలు, మూఢనమ్మకాలు, కులవివక్ష, మత విద్వేషాలు వంటి సామాజిక సమస్యలను అధిగమించేందుకు నాస్తిక దృక్పథం దోహదపడుతుందని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం దైవంపై ఆధారపడకుండా శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. శిబిరంలో భాగంగా నిర్వహించిన వివిధ సెషన్లలో పలువురు వక్తలు ప్రసంగించారు. “నాస్తిక జీవన విధానంలో పిల్లల పెంపకం” అంశంపై డాక్టర్ క్రాంతి, డి. లక్ష్మి పద్మజ మాట్లాడారు. పిల్లల్లో చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే స్వభావం, మానవీయ విలువలు పెంపొందించాలని సూచించారు. “మానవ సంక్షేమం కోసం ఆధునిక శాస్త్ర సాంకేతిక అభివృద్ధి” అంశంపై డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, వైద్యం, కమ్యూనికేషన్, వ్యవసాయం, సాంకేతిక రంగాల్లో శాస్త్ర విజ్ఞానం సాధించిన పురోగతిని వివరించారు. “అతీంద్రియ శక్తుల వాదనలు, బాబాలు, అమ్మల మోసాల పరిశోధన” అంశంపై డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, వికాస్ గోరా ప్రసంగిస్తూ ప్రజలు విమర్శనాత్మక దృక్పథాన్ని అలవరుచుకోవాలని సూచించారు. “నాస్తిక జీవన విధానంలో మహిళలు, యువత పాత్ర” అంశంపై జి. రష్మి, “నాస్తిక విద్యావిధానం”పై జి. నియంత, “మూఢనమ్మకాలు మరియు తార్కిక ఆలోచన”పై తుమ్మ భాస్కర్, “విశ్వ ఆవిర్భావం మరియు బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం”పై జి. నియంత ప్రసంగించి శాస్త్రీయ ఆలోచనల ప్రాధాన్యాన్ని వివరించారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న వారు గోరా టెక్నో హబ్, గోరా అడ్వాన్స్ హెల్త్ సైన్సెస్ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన శాస్త్రీయ నమూనాలు, ఆరోగ్య విజ్ఞాన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యువతలో శాస్త్రీయ దృక్పథం, మానవతా భావన, సమానత్వం, విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించడమే శిబిరం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## గంజాయి రహిత గ్రామంగా అనిగండ్లపాడు - డీసీపీ లక్ష్మీనారాయణ....

- ‘డ్రగ్స్ పై తండా యాత్ర 2.0’ లో భాగంగా ఘనంగా గ్రామసభ..
- రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరి
- సమర్థవంతమైన విధులకు ఎస్ఐ అర్జున్‌కు ఘన సన్మానం



**పెనుగంచిప్రోలు, మే 30 (వార్తాప్రభ) :** యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి, ఇతర మత్తుపదార్థాల నిర్మూలనే లక్ష్యంగా అనిగండ్లపాడు గ్రామంలో “డ్రగ్స్ పై తండా యాత్ర 2.0” లో భాగంగా శనివారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విజయవాడ డీసీపీ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ అనిగండ్లపాడు గ్రామాన్ని ‘గంజాయి రహిత గ్రామంగా’ అధికారికంగా ప్రకటించారు.అనంతరం డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రాణరక్షణకు హెల్మెట్ ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమ నిర్వాహకులు ఎస్ఐ అర్జున్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఇలాంటి గ్రామసభలు నిర్వహిస్తామని, అన్ని గ్రామాలను గంజాయి రహిత గ్రామాలుగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు పేర్కొంటూ.. పెనుగంచిప్రోలు మండలంలో హెల్మెట్ లేని దాదాపు 350 మంది వాహనదారులతో హెల్మెట్లు కొనిపించి, వారికే స్వయంగా తొడిగేలా అవగాహన కల్పించామని తెలిపారు. ఇకపై ప్రతి గ్రామంలోనూ హెల్మెట్ ధారణపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించిన తొట్టెంపూడి మురళిని ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు.

**ఎస్ఐ అర్జున్‌కు ఘన సన్మానం..** పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్లను ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అత్యంత సక్రమంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించినందుకు గాను డీసీపీ లక్ష్మీనారాయణ సమక్షంలో గ్రామ పెద్దలు ఎస్ఐ అర్జున్‌ను ఘనంగా సన్మానించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చూపిన చొరవను అధికారులు, ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలుసోసైటీ అధ్యక్షులు అత్తు లూరి అచ్యుత్ రావు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188